విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి: 03 సంచిక: 59 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ శనివారం జులై 19 2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Vijayawada, Visakhapatnam, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,




## ప్రశ్నించేవారే కావాలి...

# అరాచకవాదులు కాదు

**టీడీపీ పార్లమెంటరీ భేటీ**

**రాష్ట్ర ప్రగతికి నూతన వ్యూహం**

**ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం!**

**నేర చరిత్ర ఉన్న నేతలపై చర్చ అవసరం**

**వ్యవస్థల నియంత్రణపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

అమరావతి జూలై 18: ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిష్కారం వంటి తొమ్మిది ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ...చంద్రబాబు ఆకాంక్ష

ఈ సమావేశంలో చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య స్ఫూర్తిని నొక్కి చెప్పారు. "ప్రజాస్వామ్యంలో ప్రశ్నించేవారు ఉండాలి కానీ అరాచకవాదులు కాదు" అని స్పష్టం చేశారు. పార్లమెంటులో నేర చరిత్ర ఉన్న రాజకీయ నాయకులపై చర్చ జరగాలని ఎంపీలకు సూచించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వ్యవస్థలను నియంత్రించిన వారు ఇప్పుడు చట్టాలపై నీతులు చెబుతున్నారని

మిగతా 2లో



# క్రమశిక్షణా అస్త్రం

పార్టీలో ప్రకంపనలు, నేతలకు షాక్!

నిర్లక్ష్యం వహించినా, వ్యతిరేకించినా వేటే

అధినేత కఠిన నిర్ణయాలతో భవిష్యత్ రాజకీయాలకు సంకేతం

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతల్లో వణుకు

నాయకులకు అల్టిమేటంగా తాజా చర్యలు

> పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించేది లేదన్న స్పష్టమైన సందేశాన్ని జగన్ పంపారు. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతలతో కలిసిపోయి తమ వ్యాపారాలను చూసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారన్న నివేదికలు జగన్‌కు అందినట్లు తెలుస్తోంది. రాయలసీమతో పాటు కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగుతోందని, పార్టీ పిలుపును కూడా పట్టించుకోవడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. ఇలాంటి ధోరణి పార్టీకి దీర్ఘకాలంలో నష్టం చేకూరుస్తుందని భావించిన జగన్, తక్షణమే కఠిన చర్యలకు దిగినట్లు సమాచారం.

**అనంతపురం, జూలై 18 పెన్ సత్తా:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు క్రమశిక్షణా పర్వం మొదలైంది. అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు పార్టీ శ్రేణుల్లో, ముఖ్యంగా సీనియర్ నాయకుల్లో తీవ్ర భయాన్ని, ఆందోళనను నింపుతున్నాయి. పార్టీకి ఉపయోగపడని, లేదా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఏ నాయకుడినీ వదిలిపెట్టబోనని ఆయన ఇచ్చిన హెచ్చరికలు ఇప్పుడు ఆచరణలో కనిపిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని భావించి, తమ వ్యాపారాలను చూసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను, కార్యకర్తలను, నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేస్తున్న నేతలందరికీ జగన్ తాజా చర్యలు ఒక అల్టిమేటంగా మారాయి.

**నమ్మిన బంటు దువ్వాడకు తప్పని వేటు:**

పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయాల్లో ఒకటి టెక్కలి ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం. జగన్‌కు వీరాభిమానిగా, అత్యంత సన్నిహితుడిగా పేరు పొందిన దువ్వాడకు, అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవితో పాటు, మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా

మిగతా 2లో

## ఆడొద్దంటూ ప్రచారం చేయండి

**ఉపసభాపతి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాలులో పిటిషన్ల కమిటీ సమావేశం**

**ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, సైబర్ నేరాల నియంత్రణపై చర్చ**



బెట్టింగ్ యాప్‌లు ఆడండీ అంటూ ఇప్పటి వరకూ ప్రచారం చేసిన సినీనటులు, సెలబ్రిటీలు ఇకపై ఆడవద్దంటూ ప్రచారం చేయాలని ఉపసభాపతి రఘురామకృష్ణం రాజు పిలుపునిచ్చారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉపసభాపతి రఘురామకృష్ణం రాజు అధ్యక్షతన పిటిషన్స్ కమిటీ సమావేశం జరిగింది.

2

## 90 పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**అధికారులు అలర్ట్ ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**

దిల్లీతో పాటు బెంగళూరులోని 90కి పైగా ప్రైవేటు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం దేశవ్యాప్తంగా కలకలం రేగింది. బెదిరింపు వచ్చిన పాఠశాలల జాబితాలో బెంగళూరులోని మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీకి చెందిన స్కూల్ కూడా ఉండటం గమనార్హం. పాఠశాలల్లో భారీగా పేలుడు పదార్థాలను అమర్చామనీ, బాధపడేందుకు మీరంతా సిద్ధంగా ఉండాలని దుండగులు ఈమెయిళ్లు పంపారు.




2

# కుటుంబ పోరు !

**బయటపడ్డ అంతర్గత విభేదాలు బొత్సకు బావ సవాల్**

**శత్రువుకు మిత్రుని ప్రశంస బావ-బావమరిది మధ్య బంధం చెడిందా?**

**విజయనగరం జులై 18 పెన్ సత్తా:** విజయనగరం జిల్లా రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. దశాబ్దాలుగా జిల్లాలో తమదైన ముద్ర వేసిన బొత్స కుటుంబంలో అంతర్గత విభేదాలు తలెత్తాయనే ఊహాగానాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. ముఖ్యంగా బొత్స కుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, వారి చిరకాల రాజకీయ ప్రత్యర్థి, ఇటీవలి గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజును ప్రశంసించడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. ఈ పరిణామం విజయనగరం రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.

**బొత్స సామ్రాజ్యం:**

**కుటుంబ బలంతో ఉత్తరాంధ్రలో పట్టు**

బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లా రాజకీయాల్లో ఒక శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు చేపట్టి, ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ



ప్రభుత్వంలోనూ తనదైన ముద్ర వేశారు. ఆయన తన కుటుంబ బలంతో పాటు సామాజిక నేపథ్యాన్ని ఉపయోగించుకుని ఉత్తరాంధ్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన చీపురుపల్లి నియోజకవర్గం

మిగతా 2లో

## బీహార్‌లో ప్రధాని మోదీ ఎన్నికల శంఖారావం

**కాంగ్రెస్-ఆర్జేడీలపై నిప్పులు చెరిగిన ప్రధాని!**

**ఫిర్ ఏక్‌బార్ ఎన్డీఏ సర్కార్' 'కొత్త బీహార్' నినాదం**

**అభివృద్ధి, ప్రతీకార రాజకీయాలపై మోదీ ప్రసంగం**

త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌ను సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ మరియు ఆర్జేడీ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదలు, బలహీన వర్గాల పేరుతో ఈ రెండు పార్టీలు కేవలం రాజకీయాలు చేస్తున్నాయని, పేదల నుంచి భూములు తీసుకున్నా వారికి ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని దుయ్యబట్టారు.



2



## 10 ఏళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

**రాబర్ట్ వాద్రాపై ఈడీ చార్జ్‌షీట్ నమోదు**

**ప్రియాంకా కుటుంబానికి అండగా ఉంటా**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**


2

## టీడీపీకి సీనియర్ నేత రాజీనామా..

**భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి**

గోవా గవర్నర్‌గా నియమితులైన టీడీఎసీనియర్ నేత , కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుపార్టీకి రాజీనామా చేశారు. విజయనగరం జిల్లా సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్న అనంతరం రాజీనామా పత్రాలపై సంతకాలు చేశారు . ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనై కంటతడిపెట్టారు.

2



RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily
శనివారం 19-07-2025

## టీడీపీకి సీనియర్ నేత రాజీనామా..

అమరావతి : గోవా గవర్నర్‌గా నియమితులైన టీడీఎసీనియర్ నేత , కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుపార్టీకి రాజీనామా చేశారు. విజయనగరం జిల్లా సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్న అనంతరం రాజీనామా పత్రాలపై సంతకాలు చేశారు . ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనై కంటతడిపెట్టారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పంపించారు. టీడీపీ పార్టీ పొలిట్ బ్యూరోకు కూడా రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పార్టీతో పాటు ప్రజలు, దేశానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ లేఖ కాపీని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి పంపారు. తన రాజీనామాను ఆమోదించాలని లేఖల్లో అధిష్టానాన్ని కోరారు. ఇటీవల దేశంలో మూడు రాష్ట్రాలకు ముగ్గురు గవర్నర్ల నియామకంలో అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్ గా కేంద్రం నియమించింది. ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉండడంతో శుక్రవారం తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు. 43 ఏళ్ల పాటు టీడీపీలోనే కొనసాగిన ఆయన 2004లో మినహా వరుసగా విజయనగరం ఎమ్మెల్యే, ఎంపీగా గెలుస్తూ వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగారు.

## ఆడొద్దంటూ ప్రచారం చేయండి

అమరావతి: బెట్టింగ్ యాప్‌లు ఆడండీ అంటూ ఇప్పటి వరకూ ప్రచారం చేసిన సినీనటులు, సెలబ్రిటీలు ఇకపై ఆడవద్దంటూ ప్రచారం చేయాలని ఉపసభాపతి రఘురామకృష్ణం రాజు పిలుపునిచ్చారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉపసభాపతి రఘురామకృష్ణం రాజు అధ్యక్షతన పిటిషన్స్ కమిటీ సమావేశం జరిగింది. ఆన్ లైన్ బెట్టింగ్‌లు, సైబర్ నేరాల నియంత్రణపై చర్చించారు. సైబర్ నేరాలకు అవసరమైన చట్టసవరణలపై కీలక చర్చ జరిగింది. 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసిన వెంటనే సైబర్ నేరం రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రఘురామ తెలిపారు. బెట్టింగ్ యాప్?లపైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయొచ్చన్నారు. 24 గంటలూ ఈ టోల్ ఫ్రీ నెంబర్ సీఐడీ పరిధిలో అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఫోన్‌లో బెట్టింగ్ యాప్‌లు డౌన్లోడ్ కాకుండా చర్యలు తీసుకునేలా చట్ట సవరణ జరగాల్సిన అవసరం ఉందని కమిటీ అభిప్రాయపడింది. వచ్చే ఏడాది కాలంలో సైబర్ నేరాలను వీలైనంతగా అరికట్టే దిశగా పిటిషన్ కమిటీ కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మనమిత్ర వాట్సప్ నెంబర్ ద్వారా కూడా 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచారం విస్తృతం చేస్తామని అన్నారు. ఆకట్టుకుంటూ వచ్చే లింక్?ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిటిషన్స్ కమిటీ సభ్యులు పల్లా శ్రీనివాసరావు సూచించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై కఠిన చట్టం తెచ్చేలా కృషి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకూ 167 యాప్‌లు పోలీసులు బ్యాన్ చేసినా, కొత్తవి ఎప్పటికప్పుడు పుట్టుకొస్తున్నాయని మండిపడ్డారు. కొత్తయాప్‌లు రాకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని అంతకంటే ప్రజా చైతన్యం ఎంతో ముఖ్యమని వెల్లడించారు.

## బీహార్‌లో మోదీ ఎన్నికల శంఖారావం

బీహార్, జూలై 18: త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌ను సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ మరియు ఆర్జేడీ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదలు, బలహీన వర్గాల పేరుతో ఈ రెండు పార్టీలు కేవలం రాజకీయాలు చేస్తున్నాయని, పేదల నుంచి భూములు తీసుకున్నా వారికి ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని దుయ్యబట్టారు. యూపీఏ పాలనలో బీహార్‌పై ప్రతీకార రాజకీయాలు సాగించారని విమర్శించారు. మోతీహరిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో 'బనాయేంగే నయా బిహార్, ఫిర్ ఏక్‌బార్ ఎన్డీఏ సర్కార్' అనే సరికొత్త నినాదాన్ని అందించి పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

**నిధుల కేటాయింపుల్లో వ్యత్యాసం: యూపీఏ, ఎన్డీఏ పాలనల పోలిక**

మోదీ తన ప్రసంగంలో గత పదేళ్ల యూపీఏ పాలన, ప్రస్తుత ఎన్డీఏ పాలనలో బీహార్‌కు కేటాయించిన నిధులను గణాంకాలతో సహా పోల్చి చూపారు. "కేంద్రంలో కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన యూపీఏ ప్రభుత్వం ఉన్న 10 ఏళ్ల కాలంలో బీహార్‌కు కేవలం రూ. 2 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడి నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రతీకారం తీర్చుకున్నారు" అని ప్రధాని ఆరోపించారు.

"అదే 2014లో నాకు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారు. నేను అధికారంలోకి వచ్చాకా ఈ ప్రతీకార రాజకీయాలకు ముగింపు పలికాను. గత 10 ఏళ్ల ఎన్డీఏ పాలనలో బీహార్ అభివృద్ధికి అనేక నిధులు కేటాయించాను. అంతకుముందు ఎన్నడూ లేని విధంగా బీహార్ అభివృద్ధి చెందింది" అని మోదీ స్పష్టం చేశారు. బీహార్ అభివృద్ధి చెందితేనే దేశం కూడా ప్రగతి పథంలో నడుస్తుందని, అయితే ఇక్కడి యువతకు ఉపాధి కల్పించినప్పుడే బీహార్ నిజంగా అభివృద్ధి చెందుతుందని ఆయన నొక్కి చెప్పారు.

**పేదల దోపిడీ, కుటుంబ పాలన: కాంగ్రెస్-ఆర్జేడీపై మోదీ అస్త్రాలు**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో కాంగ్రెస్, ఆర్జేడీల గత పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రస్తుత తరానికి రెండు దశాబ్దాల పాటు ఈ పార్టీల పాలనలో బీహార్ ఎంత వెనుకబడిందనే విషయాలు తెలియాలని ఆయన అభిప్రాయపడ్డారు. "పేదలకు సంబంధించిన ధనం వారికి చేరడం అసాధ్యంగా మారింది. ఆనాటి పాలనలో పేదల నుంచి నిధులను ఎలా దోచుకోవాలనే ఆలోచన మాత్రమే ఉండేది" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

## 10 ఏళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

ఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలుల చేయడంపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. గత 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను వెంటాడుతోందని విమర్శించారు. రాజకీయ కక్షతో పెట్టిన కేసును ఎదుర్కొంటున్న రాబర్ట్ వాద్రా, ప్రియాంక దంపతుల కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'

## 'క్రమ-శిక్షణా అస్త్రం':

ఇచ్చారు. అయితే, కూటమి ప్రభంజనంలో ఆయన ఓటమి పాలయ్యారు. దువ్వాడ రాజకీయంగా చురుకుగా ఉన్నప్పటికీ, ఆయన వ్యక్తిగత జీవితంలో తలెత్తిన కొన్ని పరిణామాల నేపథ్యంలోనే పార్టీ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ ఊహించని పరిణామం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చకు, ఆశ్చర్యానికి గురిచేసింది.

**హిందూపురం హైడ్రామా:**
**నవీన్ నిశ్చల్, వేణుగోపాల్ రెడ్డిలపై సస్పెన్షన్ షాక్**

శ్రీసత్యసాయి జిల్లా రాజకీయాల్లో మరో సంచలనం హిందూపురం నియోజకవర్గంలో చోటు చేసుకుంది. టీడీపీకి బలమైన కంచుకోట అయిన హిందూపురంలో, వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్ మరియు కొండూరు వేణుగోపాల్ రెడ్డిలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులపై వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతోనే ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సాధారణంగా ఇలాంటి కీలక నాయకులను సస్పెండ్ చేసే ముందు అధినేత వారితో మాట్లాడే సంప్రదాయం ఉంటుంది. కానీ, ఎటువంటి సంప్రదింపులు లేకుండానే "మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్" అన్న ధోరణిలో ఈ వేటు వేయడం జిల్లాలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో హాట్ టాపిక్‌గా మారింది.

**నవీన్ నిశ్చల్ సస్పెన్షన్‌కు అసలు కారణం: లోపల కుమ్ములాటలేనా?**

నవీన్ నిశ్చల్, వేణుగోపాల్ రెడ్డి చాలా ఏళ్లుగా వైసీపీలో కొనసాగుతున్నారు. నవీన్ నిశ్చల్ హిందూపురంలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. అలాంటి వ్యక్తిపై సస్పెన్షన్ వేటు పడటం అనేక ఊహాగానాలకు దారితీసింది. నవీన్ నిశ్చల్ ఇటీవల ఒక కార్యక్రమంలో 2029 ఎన్నికల్లో హిందూపురం వైసీపీ అభ్యర్థిగా తనకే టిక్కెట్ వస్తుందని బహిరంగంగా ప్రకటించడం ఈ సస్పెన్షన్‌కు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ ప్రకటనపై ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జిగా ఉన్న దీపిక వర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీపిక ఫిర్యాదుతోనే నవీన్ నిశ్చల్‌పై సస్పెన్షన్ వేటు పడినట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ టీడీపీ తరఫున హ్యాట్రిక్ సాధించగా, వైసీపీ నుంచి దీపిక పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

**జగన్ 'షీర్ డెసిషన్స్':**

ఈ సస్పెన్షన్ల పరంపర ద్వారా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించేది లేదన్న స్పష్టమైన సందేశాన్ని జగన్ పంపారు. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతలతో కలిసిపోయి తమ వ్యాపారాలను చూసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారన్న నివేదికలు జగన్‌కు అందినట్లు తెలుస్తోంది. రాయలసీమతో పాటు కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగుతోందని, పార్టీ పిలుపును కూడా పట్టించుకోవడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. ఇలాంటి ధోరణి పార్టీకి దీర్ఘకాలంలో నష్టం చేకూరుస్తుందని భావించిన జగన్, తక్షణమే కఠిన చర్యలకు దిగినట్లు సమాచారం. ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగానే సంచలనం. రాబోయే రోజుల్లో ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న తీవ్ర ఉత్కంఠ, ఆందోళన వైసీపీ నేతల్లో నెలకొంది. పార్టీ క్రమశిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు జగన్ తీసుకుంటున్న ఈ 'షీర్ డెసిషన్స్' పార్టీలో సరికొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తున్నాయి.

## కుటుంబ పోరు !

నుండి ప్రాతినిధ్యం వహించగా, సోదరుడు అప్పలనరసయ్య గజపతినగరం నుండి, సమీప బంధువు బడ్డుకొండ అప్పలనాయుడు నెల్లిమర్ల నుండి ఎమ్మెల్యేలుగా పనిచేశారు. స్వయానా మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అయితే, 2019 ఎన్నికల్లో బొత్సతో పాటు ఆయన కుటుంబ సభ్యులు అందరూ పరాజయం పాలయ్యారు. ప్రస్తుతం బొత్స విశాఖ జిల్లా నుండి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా, శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు.

**అప్పలనాయుడు వ్యూహం ఏమిటి?** విజయనగరం జిల్లాలో పూసపాటి అశోక్ గజపతిరాజుకు, బొత్స కుటుంబానికి మధ్య దశాబ్దాలుగా రాజకీయ వైరం నడుస్తోంది. అశోక్ గజపతిరాజు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇటీవలే ఆయన గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని టీడీపీ శ్రేణులు ఉత్సవంలా జరుపుకున్నాయి. అయితే, అనూహ్యంగా, బొత్స కుటుంబ సభ్యుడైన మాజీ ఎమ్మెల్యే లిబడ్డుకొండ అప్పలనాయుడు, అశోక్ గజపతిరాజును "రాజకీయాలకే వన్నె తెచ్చిన నాయకుడు"లిగా అభివర్ణించడమే కాకుండా, ఆయన జిల్లా వాసి కావడం గర్వకారణమని పేర్కొనడం హాట్ టాపిక్‌గా మారింది.

**నెల్లిమర్ల వివాదం:** ఈ వ్యాఖ్యల వెనుక బడ్డుకొండ అప్పలనాయుడుకు బొత్స కుటుంబంతో ఉన్న విభేదాలు కారణమని తెలుస్తోంది. గత కొంతకాలంగా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి నుండి అప్పలనాయుడును తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన టీడీపీలో చేరతారని కూడా గుసగుసలు వినిపించాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో బొత్స సోదరుడు జోక్యం చేసుకోవడం వెనుక పెద్ద వ్యూహం ఉందని అప్పలనాయుడు అనుమానిస్తున్నారట. ఈ పరిణామాల నేపథ్యంలో, బడ్డుకొండ అప్పలనాయుడు తీవ్ర మనస్తాపంతో ఉన్నారని, అందుకే బొత్సకు పరోక్షంగా సవాల్ విసురుతూ, ఆయన ప్రత్యర్థిని ప్రశంసించారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స మేనల్లుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు స్వయానా బావ కావడం ఈ అంతర్గత విభేదాలకు మరింత ఆజ్యం పోస్తోంది.

**కుటుంబ కలహాల ప్రభావం: రాబోయే ఎన్నికలపై బొత్స భవిష్యత్తు?**

బొత్స కుటుంబంలో తలెత్తిన ఈ అంతర్గత కలహాలు రాబోయే ఎన్నికల్లో వారి రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఆధిపత్య పోరు మరింత ముదిరి, కుటుంబ సభ్యులు వేర్వేరు దారులు వెతుక్కుంటారా, లేక ఈ వివాదం సద్దుమణుగుతుందా అనేది వేచి చూడాలి. విజయనగరం జిల్లా రాజకీయాలు ఈ పరిణామాలతో మరింత ఉత్కంఠగా మారనున్నాయి.

# ప్రశ్నించేవారే కావాలి అరాచకవాదులు కాదు

తీవ్రంగా మండిపడ్డారు. వ్యవస్థలను భయపెట్టేలా చేసే ప్రకటనలను ఏమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. తప్పు చేసిన వారే నీతులు చెప్తున్న తీరును ప్రజల ముందు ఎండగట్టాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రగతిని దేశ స్థాయిలో వివరించాల్సిన బాధ్యత ఎంపీలదే అని చంద్రబాబు స్పష్టం చేశారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై వైఎస్సార్సీపీ సోషల్ మీడియాలో చేస్తున్న అసభ్య ప్రచారం వంటి అంశాలపై కూడా చర్చించారు. కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తున్నందున ఎంపీలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని, రాష్ట్ర అంశాలపై మరింత బలంగా మాట్లాడాలని సీఎం సూచించారు. సమావేశం అనంతరం టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ, సీఎం ఇచ్చిన దిశానిర్దేశాలను వెల్లడించారు వాణిజ్య పంటల రైతులకు మెరుగైన సబ్సిడీలు, రాయితీలు ఇచ్చేలా కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీతో పాటు రాజధాని అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కేంద్రాన్ని కోరాలని నిర్ణయం తీసుకున్నారు. ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశం కేంద్ర హోంశాఖ పరిధిలో ఉందని, ఈ పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోగా దీనిపై స్పష్టత రావచ్చని శ్రీకృష్ణదేవరాయలు ఆశాభావం వ్యక్తం చేశారు. రైల్వే ప్రాజెక్టులు: రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ భారత్ గౌరవ్ రైళ్లను పొందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. జలజీవన్ మిషన్ పెండింగ్ అంశాలపై కూడా కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. చిన్న, పెద్ద అంశాలపై దృష్టి: పెద్ద అంశాలతో పాటు చిన్న చిన్న అంశాలపైనా దృష్టి సారించి కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సినవి రాబట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఏడాదిలో కేంద్రం నుంచి సాధించిన విజయాలతో పాటు వచ్చే నాలుగేళ్లలో సాధించాల్సిన వాటిపై సీఎం దిశానిర్దేశం చేశారని తెలిపారు. ఆపరేషన్ సింధూర్'ను పార్లమెంట్ వేదికపై ప్రస్తావించాలని నిర్ణయించారు. అలాగే, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తైన అంశాన్ని కూడా పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ఎంపీల గత ఐదేళ్ల పనితీరును, నేటి ఎంపీల పనితీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఎంపీలపై బాధ్యత పెరిగిందని, వచ్చే నాలుగేళ్లు ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేస్తామని తేల్చి చెప్పారు. చిత్తూరు ఎంపీ ప్రసాదరావు మాట్లాడుతూ, వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించే అంశంపై పార్లమెంటులో చర్చించాలని నిర్ణయించామన్నారు. మహిళా సభ్యుల్ని ఎలా గౌరవించుకోవాలో కూడా కొందరు నేతలకు నేర్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కీలక సమావేశం ద్వారా టీడీపీ పార్లమెంటులో రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ విధంగా పోరాడబోతోందో స్పష్టమైంది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూనే, అవసరమైతే గట్టిగా గళమెత్తడానికి టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ఈ సమావేశం ద్వారా వెల్లడైంది.




# 90 పాఠశాలలకు బాంబు బెదిరింపులు

ఢిల్లీ/బెంగళూరు: దిల్లీతో పాటు బెంగళూరులోని 90కి పైగా ప్రైవేటు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం దేశవ్యాప్తంగా కలకలం రేగింది. బెదిరింపు వచ్చిన పాఠశాలల జాబితాలో బెంగళూరులోని మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీకి చెందిన స్కూల్ కూడా ఉండటం గమనార్హం. పాఠశాలల్లో భారీగా పేలుడు పదార్థాలను అమర్చామనీ, బాధపడేందుకు మీరంతా సిద్ధంగా ఉండాలని దుండగులు ఈమెయిళ్లు పంపారు. విద్యార్థులను ఏం చేయబోతున్నామో చెబుతామంటూ హింసాత్మక రీతిలో హెచ్చరించారు. అప్రమత్తమైన పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఫైర్ సిబ్బంది పెద్దఎత్తున రంగంలోకి దిగి స్కూళ్లను ఖాళీ చేయించారు. అయితే తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదని ఇరు రాష్ట్రాల్లోని అధికారులు తెలిపారు. దిల్లీ పాఠశాలలకు బాంబ్ బెదిరింపు మెయిల్స్ రావడం ఇది వరసగా నాలుగోరోజు. గత నాలుగు రోజుల్లో కలిపి మొత్తం 40కి పైగా పాఠశాలకు ఈ హెచ్చరికలు రావడంతో టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్‌క్రిప్టెడ్ నెట్‌వర్క్స్,ల ద్వారా దుండగులు ఈ హెచ్చరికలు పంపుతున్నారని, డార్క్‌నెట్ వాడకం వల్ల వాటిని ట్రాక్ చేయడం కష్టంగా మారినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా రోజూ బాంబు బెదిరింపులు రావడం వల్ల గురువారం దిల్లీలో అధికారులు పెద్ద ఎత్తున మాక్ డ్రిల్స్ నిర్వహించారు.

**బెంగళూరులో బాంబు బెదిరింపులు**

బెంగళూరులోని 50పైగా పాఠశాలలకు శుక్రవారం ఉదయం బాంబు బెదిరింపులు రావడం రాష్ట్రవ్యాప్తంగా సంచనలంగా మారింది. ఎంఎస్ ధోని గ్లోబల్ స్కూల్‌తో సహా ఆర్.ఆర్.నగర్, కెంగేరీ ప్రాంతాల్లోని వివిధ పాఠశాలలకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు స్కూళ్లకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. దీనిపై సెయింట్? జర్మనీ అకాడమీ స్కూల్‌ప్రిన్సిపాల్‌మోనికా ఆంటోని ఈ సంఘటనపై స్పదించారు."ఈ రోజు ఉదయం 07: 45 గంటలకు మాకు మెయిల్ వచ్చింది. అందులో తరగతి గదిలో పేలుడు పదార్థాలు ఉన్న నల్లటి సంచులను ఉంచాం. నాకు జీవితం మీద విరక్తి చెందింది. నేను ఆత్మహత్య చేసుకుంటాను. ఈ కాపీని మీడియాకు ఇవ్వండి అని 'రోడ్‌కిల్' పేరుతో మెయిల్‌లో పేర్కొన్నారు" అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# గల్ఫ్ దేశాలలో ఘోష

సంపాదకీయం

పుట్టిన ఊరుతో మట్టి సంబంధం ఉంటుంది. పెరిగిన వాతావరణంలో అన్యోన్యత ఉంటుంది.. చుట్టుపక్కల వారితో అనుబంధం ఉంటుంది. ఇవన్నీ తెంచుకోవడం అంటే ఊపిరిని వదిలినట్టే.. మనదేశమే కాదు.. ఏ దేశాల్లో ఉన్న వారైనా సరే అంత సులువుగా ఈ బంధాలను వదులుకోలేరు.. అది అంత సులభం కూడా కాదు..ఉన్నత చదువులు చదివినప్పటికీ.. సరైన ఉద్యోగాలు రాక.. ఉద్యోగాల వల్ల వచ్చే వేతనాలు సరిపోక.. కుటుంబ అవసరాలు పెరిగిపోయి.. ఖర్చులు విపరీతం కావడంతో మనదేశంలో కేరళ రాష్ట్రానికి చెందిన కొందరు ఉద్యోగం కోసం.. మెరుగైన జీవితం కోసం.. సామాజికంగా హోదా కోసం.. గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. కొందరైతే ఆఫ్రికా వంటి ఖండాలకు కూడా వెళుతున్నారు.. మనదేశంలో గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి కోసం ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉందంటే అది కేరళ రాష్ట్రంలో మాత్రమే..కేరళ రాష్ట్రానికి చెందిన సినిమాలు మన దేశంతో సమాంతరంగా గల్ఫ్ దేశాలలో విడుదలవుతాయి.. మోహన్ లాల్, మమ్ముట్టి వంటి మలయాళ అగ్ర కథానాయకులు నుంచి మొదలు పెడితే చిన్న స్థాయి నటుల వరకు తమ సినిమాల ప్రమోషన్ల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడం పరిపాటి. పైగా గల్ఫ్ దేశాలలో మలయాళీలు ఏకంగా సంఘాలు కూడా కొనసాగిస్తున్నారు. అక్కడ ఆలయాలు కూడా నిర్మిస్తున్నారు. ఇదంతా నాణేనికి ఒక కోణం మాత్రమే. మరో కోణంలో నిమిష లాంటి ఘటనలు కనిపిస్తూనే ఉంటాయి. అరదుగా మాత్రమే ఇటువంటి దారుణాలలో చిక్కుకున్నవారు బయటపడతారు. మిగతా మంది అక్కడ చట్టాలకు బలవుతుంటారు..కేరళ నుంచి ఎక్కువగా నర్సింగ్, నిర్మాణరంగం లో పనిచేయడానికి వెళుతుంటారు.. గల్ఫ్ దేశాలలో చట్టాలు చాలా విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో కఠినంగా కూడా ఉంటాయి. మన ప్రమేయం లేకపోయినప్పటికీ ఏదైనా జరిగితే దోషులుగా చిత్రీకరిస్తారు. పైగా అక్కడ మనకంటూ ఎవరూ ఉండకపోవడం వల్ల బాధను వినేవాడు ఉండడు.. అక్కడ న్యాయస్థానాలు కూడా పోలీసులు చెప్పింది గుడ్డిగా వింటాయి. మరో మాటకు తావు లేకుండా మరణశిక్షనే విధిస్తుంటాయి. ఇండియన్స్ అంటే అక్కడివారికి ఉండే చులకన భావం కూడా ఒక కారణం. అందువల్లే గల్ఫ్ దేశాలలో మనవాళ్లు చాలా ఇబ్బందికరమైన జీవితాన్ని గడుపుతుంటారు.అంత ఇబ్బందులు పడుకుంటూ అక్కడ ఉండడానికి ప్రధాన కారణం.. మన వాళ్ళ ఆర్థిక పరిస్థితులు స్వదేశంలో బాగో లేకపోవడమే.. పైగా అక్కడి కరెన్సీ కి విలువ ఎక్కువగా ఉంటుంది. స్వదేశంలో ఆర్థిక కష్టాలు.. కుటుంబ నిర్వహణ.. సామాజిక హోదా.. ఆర్థిక స్థిరత్వాన్ని సంపాదించడం.. ఇలాంటి అనేక కారణాలతో చాలామంది గల్ఫ్ దేశాలకు వెళుతుంటారు.. అక్కడ కరెన్సీకి విలువ అధికంగా ఉండడం.. ఉపాధి అవకాశాలు మెండుగా ఉండడం వల్ల కేరళ వాసులు గల్ఫ్ దేశాలకు ప్రయాణం సాగిస్తుంటారు.గల్ఫ్ దేశాలలో చెప్పుకున్నంత స్థాయిలో అవకాశాలు ఉండవు. అక్కడ నిబంధనలు, చట్టాలు అత్యంత దారుణంగా ఉంటాయి. అక్కడ ప్రభుత్వాలు వేసే శిక్షలు కూడా అదే స్థాయిలో ఉంటాయి.. మన ప్రమేయం లేకుండా జరిగిన ప్రమాదాలైనప్పటికీ దోషులుగానే చిత్రీకరిస్తారు. భారత దౌత్య విభాగం రంగ ప్రవేశం చేసేదాకా బయట ప్రపంచానికి ఈ విషయాలను చెప్పరు. పైగా జైళ్లల్లో అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంటారు.. ఇవన్నీ కూడా సగటు భారతీయులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుంటాయి.. అన్ని ఇబ్బందులు పడుతూ కూడా మన వాళ్లు అక్కడ ఉండడానికి ప్రధాన కారణం సమస్యలే.ఇండియాలో అంతగా అవకాశాలు లేకపోవడం.. ఉన్న అవకాశాలలో వేతనాలు తక్కువగా ఉండడం.. కుటుంబ అవసరాలు విపరీతంగా ఉండడం.. ఇవన్నీ కూడా భారతీయులను గల్ఫ్ దేశాల నుంచి తిరిగి రానివ్వకుండా చేస్తున్నాయి.. నిమిష ప్రియ లాంటి ఉదంతాలు వెలుగులోకి వచ్చినప్పటికీ అరదుగా మాత్రమే ఉన్నత స్థాయిలో స్పందనలు ఉంటున్నాయి. అది కూడా అంతగా పరిష్కార మార్గాన్ని చూపడం లేదు.నిమిష ప్రియ ఉదంతాన్నే పరిశీలనకు తీసుకుంటే.. క్షమా ధనాన్ని ఇస్తామని చెప్పినప్పటికీ బాధిత కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదు. మరణ శిక్షణ విధించాలని పట్టుబడుతున్నారు. వాస్తవానికి నిమిష ప్రియ తాను వెళ్లిన దేశంలో క్లినిక్ ఏర్పాటు చేసింది. దాని భాగస్వామ్య వ్యవహరించిన యెమెన్ దేశపు వ్యక్తి ఆమెను ఇబ్బంది పెట్టసాగాడు. గత్యంతరం లేక ఆమె మత్తు ఇంజక్షన్ వేసి అతడి నుంచి తప్పించుకుంది. ఒకవేళ ఆమె గనుక ఆ చర్యకు పాల్పడకపోతే ఏమి ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఆమె తన స్వీయ రక్షణా ర్థం చేసిన పనిని అక్కడి ప్రభుత్వం తప్పుగా భావిస్తోంది. పోలీసులు కూడా ఆమెను నిర్బంధంలోకి తీసుకొని దోషిగా చిత్రీకరించారు.. అక్కడి కోర్టు కూడా ఆమెకు మరణ దండన విధించింది.వాస్తవానికి గల్ఫ్ దేశాలలో చట్టాలు అక్కడి ప్రజలకు అనుకూలంగా ఉంటాయి. అక్కడ వారు తప్పు చేసినప్పటికీ రక్షించడానికి అనేక వ్యవస్థలు అండగా ఉంటాయి.యెమెన్‌లో భారతీయ నర్సు నిమిష ప్రియ మరణ శిక్ష వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన తర్వాత.. 94 ఏళ్ల మతగురువు, గ్రాండ్ ముఫ్తీ ఏ.పీ అబూబకర్ ముస్లియార్ గురించి మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.యెమెన్‌కు చెందిన తలాల్ అబ్దో మహదీ హత్య కేసులో నిమిష ప్రియకు మరణ శిక్ష పడింది. ఈ శిక్ష నుంచి నిమిష ప్రియను కాపాడాలంటే.. మహదీ కుటుంబం ఇచ్చే క్షమాభిక్షే అత్యంత కీలకం.కేరళలో అత్యంత గౌరవప్రదమైన, పలుకుబడి ఉన్న ముస్లిం మతనాయకుడు అబూబకర్ ముస్లియార్ నిమిష ప్రియ కేసు గురించి జులై 14న యెమెన్‌లోని కొందరు షేక్‌లతో మాట్లాడినట్లు నిమిష ప్రియను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న సేవ్ నిమిష ప్రియ ఇంటర్ యాక్షన్ కౌన్సిల్ క్యాంపెయిన్ తెలిపింది." సేవ్ నిమిష ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ సభ్యులు గ్రాండ్ ముఫ్తీని కలిసి మాట్లాడారు. ఆ తర్వాత, ఆయన యెమెన్‌లోని కొందరు పలుకబడి గల షేక్‌లతో మాట్లాడారు." అని యాక్షన్ కౌన్సిల్ సభ్యుడు, సుప్రీంకోర్టు న్యాయవాది సుభాష్ చంద్ర బీబీసీకి చెప్పారు. మృతుడి బంధువులతో సహా అక్కడ పలుకుబడి ఉన్న వ్యక్తులతో సమావేశం జరిగినట్లు తమకు తెలిసిందని చంద్ర తెలిపారు.జులై 16న నిమిష ప్రియకు మరణ శిక్ష అమలు చేయాల్సి ఉంది. దానికి 48 గంటల ముందు ముస్లియార్ జోక్యం చేసుకోవడంతో, తలాల్ అబ్దో మహదీ కుటుంబంతో చర్చలు జరిపేందుకు సాధ్యమైంది. కానీ ఇతర దేశస్తులు ముఖ్యంగా భారతీయుల విషయంలో అక్కడి ప్రభుత్వాలు, అధికారులు దారుణంగా వ్యవహరిస్తారని అనేక ఉదంతాలు తెలియజేశాయి.. నిమిషప్రియ ఉదంతం నేపథ్యంలో ఓ ప్రఖ్యాత ఆంగ్ల పత్రికకు తిరువనంతపురం పార్లమెంట్ సభ్యుడు శశిధరూర్ ఒక సంపాదకీయ వ్యాసం రాశారు.. అందులో గల్ఫ్ దేశాలలో ఉండే బాధలను ఆయన ఏ కరువు పెట్టారు. ఒక పార్లమెంటు సభ్యుడు ఆ స్థాయిలో స్పందించి రాశాడు అంటే.. ఆ దేశాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## ఆహుతులను మంత్ర ముగ్ధలను చేసిన బుద్ధినితో నా ప్రయాణం నాటకం



కర్నూలు పెన్ సత్తా జులై 18:ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్నూలు లోని సి క్యాంపు లో ఉన్న రైతు బజార్ ప్రక్కన టీజీవి కళాక్షేత్రంలో జరిగిన బుద్ధినితో నా ప్రయాణం అనే బుద్ధ అంబేద్కర్ తెలుగు నాటకానికి భారీగా స్పందన లభించింది, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని బుద్ధ గమ్యాన్ని ఎందుకు ఉన్నత భావించాడు, లక్షల మంది ప్రజలకు బౌద్ధ ద మమ్ వైపు నడవడానికి కారణం ఈ నాటకకు మనకు తెలియజేస్తుంది. జూలై 1 వ తారీకు నుండి జూలై 31 తారీకు వరకు ఈ నాటకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రదర్శింప బోతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి ప్రదర్శన కర్నూల్ నగరంలో జరిగింది, దీనికి బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు వై హరిబాబు, ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధ వందనం చెప్పించారు కర్నూల కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షురాలు నాగమ్మ పూలే జ్యోతి వెలిగించడం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు బుద్ధుని చిత్రపటానికి పూలమాల సమర్పించారు. సామాజిక ఉద్యమ నాయకులు కొవ్వపాలెం శ్రీనివాసులు అంబేద్కర్ పటానికి పూలమాల వేశారు. రెండు గంటల పది నిమిషాలు ఉన్న ఈ నాటకాన్ని అత్యంతగా వీక్షించారు ప్రేక్షకులకు. బి ఎస్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రహ్మారెడ్డి, డిఎస్పి మహబూబ్బాషా, సురేంద్రనాథ్, డాక్టర్ నాగప్ప, కే వి పిఎస్ ఆనంద్ బాబు, పత్తి ఓబులయ్య, పట్నం రాజేశ్వరి, డి రామశేషయ్య, దామోదరం రాధాకృష్ణ, ట్రాన్స్ డి ఈ శివకుమార్, డాక్టర్ హరిప్రసాద్, శేష పని, నంది విజయలక్ష్మి, మోహన్, మొహమద్ మియా, ఆదినారాయణ రెడ్డి, ఆర్టీసీ యూనియన్ రాబర్ట్, ఓబులయ్య, రామలింగం, పి రంగస్వామి, కర్నూలు జిల్లా అధ్యక్షులు పూసలూరి చిరంజీవి, నారాయణ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకి బకాయి వేతనాల వెంటనేవిడుదల చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి డిమాండ్.



పరవాడ పెన్ సత్తా జులై 18: మండలంలో ఉపాధి హామీ కార్మికులకు 8 వారాలు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మడకపాలెం గ్రామంలో పని ప్రదేశంలో ఉపాధి హామీ కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు 8 వారాల నుండి వేతనాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ 8 వారాల వేతనాలు వెంటనే చెల్లించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు అర్ధాకలితో జీవిస్తున్నారని 8 వారాల నుండి వేతనాలు బకాయి పెట్టడం అన్యాయం అన్నారు. ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు మంచినీరు మజ్జిగ వంటివి సదుపా%ౌ

దుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పారకి తట్టకి గుంపాంకి డబ్బులు చెల్లించాలని, వేసవి వేతనం కూడా కలిపి 40% అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించు కోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారంగా 309 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులందరికీ మండలంలో అన్ని గ్రామాల్లోనూ పని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లైవ్ ఆడిట్ పేరుతో ఉపాధి హామీ కార్మికులను వేధింపులకు గురి చేసే విధానం మానుకోవాలని కార్మికుల రక్షణకు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రతి వారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని గనిశెట్టి ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు ఎం అమ్మ జి, భవాని, ధనలక్ష్మి, రాసి, పాల్గొన్నారు.

## కాలువలో పసికందు మృతదేహం



చోడవరం పెన్ సత్తా జులై 18:
మండలం లోని అంబేరుపురం గ్రామం లోని మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైనేజి కాలువలో ఐదు నుండి ఆరు నెలల శిశువు మృతదేహం పడి ఉన్నది. గుర్తు తెలియని వ్యక్తులు పసికందును కాలువలో పడి వేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీని పై చోడవరం పోలీసులు స్థానిక ప్రజల నుండి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ శిశువుని కాలువలో పడవేసిన వారి వివరాలు గాని, కన్నవారి వివరాలు గాని తెలిసిన యడల ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారాన్ని తెలియజేయవలసిందిగా పోలీసులు కోరుతున్నారు. సమాచారం తెలియజేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడునని, అలాగే మీ యొక్క వివరములు గోప్యంగా ఉంచబడును అని పోలీసులు ప్రకటన ద్వారా తెలియజేసార. చోడవరం పోలీస్ స్టేషన్ సమాచారం తెలియ జేయవలసిన ఫోన్ నెంబర్లు: ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, చోడవరం పి.ఎస్, ఫోన్ నెంబరు: 9440796090. సబ్-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, చోడవరం పి.ఎస్ ఫోన్ నెంబరు: 9492952555. చోడవరం పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబరు: 08934-245033 లకు వివరాలు తెలియజేయాలని తెలియజేసారు.

## గౌరీ పరమేశ్వరుల 206 వ ఉంజల్ సేవ కార్యక్రమం



అనకాపల్లి పెన్ సత్తా జులై 18:
గౌరీ పంచాయతన దేవస్థానం నందు గౌరీ పరమేశ్వరుల శుక్రవారం 206 వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని భక్తి బృందం, మద్దాల నాగ శివ ఉమామహేశ్వరి దంపతులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గౌరీ గీత మహిళా మండలి, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల వెంకట సత్యప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఓఆర్ఆర్పై ఘోర ప్రమాదం... ముగ్గురి మృతి

రంగారెడ్డిరంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిభట్ల వద్ద ఓఆర్ఆర్పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరోకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను కావలి బాలరాజు, గుగులోత్ జనార్ధన్, మాలోత్ చందులాల్గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని కారులోనుంచి అతికష్టంమీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

సిద్దిపేటహుస్నాబాద్ పట్టణంలో ప్రజలతో కలిసి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ చేసారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎదురయ్యే సమస్యల పై మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని.. గ్రామగ్రామ స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ సామాగ్రి వాడాలని సూచించారు. హుస్నాబాద్ సుందరీకరణ లో భాగంగా పొట్లపల్లి వెళ్ళే దారిలో ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం పెన్ సత్తా జులై 18:**
నియోజకవర్గం, అల్లవరం మండలం, తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. శుక్రవారం ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించారు. అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వర రావు, దేవగుప్తం సొసైటీ ప్రెసిడెంట్ వేగిరాజు వెంకటరాజు, అల్లవరం డీసీ చైర్మన్ దాట్ల గోపిరాజు, సర్పంచ్ వడ్డీ సుభాషిణి ఎలీషా రాజు, పచ్చిమాల ఏడుకొండలు, మంతెన సురేష్ రాజు, కొల్లు విష్ణుమూర్తి, పరసా కిరణ్, పోతుల నాగరాజు, గుబ్బల నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ రమేష్ మరియు రమేష్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల వితరణ

**అనకాపల్లి పెన్ సత్తా జులై 18:**



ప్రముఖ వ్యాపారవేత్త తూర్పు కాపు సంఘం పెద్దలు కోరుకొండ కాసులు (కాశి) ప్రథమ వర్ధంతి సందర్భంగా స్టేషన్ రోడ్ లో ఆయన బుక్స్ షాపు వద్ద శుక్రవారం ఆయన కుమారులు కోరుకొండ రమేష్, రాఘవ, చిన్న ఆధ్వర్యంలో పేద పిల్లలకు పెన్నులు, పుస్తకాలు, పేదలకు చీరలు, దుప్పట్లు, భారీ అన్న సమారాధన నిర్వహించారు. కళాకారు సంఘం అధ్యక్షులు పొలిమేర భరణి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామ రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ మలసాల రమణారావు, జాజుల రమేష్, అప్పికొండ రవి, పలక రాము, కోరుకొండ అప్పలసూరి, కోట్ని కొండలరావు, గాడి మాధురి నాయుడు, వేగి తిరునాద్, కారుకొండ కన్నా, సిరసపల్లి సాంబ, కేతిరెడ్డి ప్రసాద్, ముమ్మిన పైడిరాజు, సేనాపతి సాయి, నక్క నరేష్, సందీప్,రాజేష్, తూర్పు కాపు సంఘం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు పెన్ సత్తా జులై 18:**
రెవెన్యూ కార్యాలయాల ప్రాంగణంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.17 లక్షలతో రెవెన్యూ ప్రాంగణంలో మూడు విభాగాలుగా రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. రహదారుల అభివృద్ధి ద్వారా గత కొన్నేళ్లుగా రెవెన్యూ ప్రాంగణాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ కు రంగం సిద్ధం

**విజయవాడ పెన్ సత్తా జులై 18:**
వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు కొట్టేసింది. మరో వైపు మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేసేందుకు వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టు లో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. కాగా త్వరలోనే మిథున్ రెడ్డి అరెస్ట్ అవుతారనే చర్చ జరుగుతోంది. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కి సిట్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో పిటిషన్ వేశారు. మిథున్ రెడ్డి వైసీపీ ఎంపీ కావడంతో ఆయన తలదాచుకున్న ప్రాంతాల్లో సోదాలు, అరెస్ట్ చేసేందుకు చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నారు సిట్ అధికారులు. కాగా మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి వేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసిన సంగతి తెలిసిందే. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు మిథున్ రెడ్డి కి వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది. ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టేసింది. లిక్కర్ కేసులో తన ప్రమేయం లేకపోయినా రాజకీయ కక్షలో భాగంగా తనను అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని మిథున్ రెడ్డి పిటిషన్లో పేర్కొన్నారు.




విచారణ జరిపిన జస్టిస్ జెబి పార్థివలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం అరెస్ట్ చేయకుండా ఛార్జ్ షీట్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. సరెండర్ కావడానికి వారం రోజులు గడువు ఇవ్వాలని మిథున్ రెడ్డి తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ధర్మాసనాన్ని కోరగా దానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. తాజాగా సిట్ అధికారులు మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేసేందుకు వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మిథున్ రెడ్డి ని త్వరలోనే అరెస్ట్ చేస్తారంటూ చర్చ జోరందుకుంది. ప్రస్తుతం మిథున్ రెడ్డి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మాటు వేసిన మసూద్ అజర్



కాశ్మీర్ జులై 18: కరడు గట్టిన ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్లో మాటు వేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన కొన్ని సాక్ష్యాధారాలు వెలుగు లోకి వచ్చినట్లు సమాచారం. పీఓకే లోని గిల్గిట్–బాల్టిస్తాన్ ప్రాంతంలో కనిపించినట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తోన్నాయి. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఇండియా టుడే సేకరించింది. దీని పై ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం ప్రకారం మసూద్ అజార్ ఇటీవలే గిల్గిట్– బాల్టిస్టాన్ లో కనిపించాడు. మదర్సాలు, ప్రైవేట్, ప్రభుత్వ అతిథి గృహాలు అధికంగా ఉండే స్కార్డ్– సత్పారా రోడ్ లో ఉన్నట్లు కొన్ని ఫొటోలు వెలుగు లోకి వచ్చాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రదేశంలో మసూద్ అజర్ కనిపించడం ఆందోళనకరంగా భావిస్తోన్నారు పాకిస్తాన్ లోని బహవల్పూర్ నుండి దాదాపుగా 1,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించి అతను పీఓకేకు రావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమౌతోన్నాయి. మసూద్ అజార్ తమ దేశంలో నివసించట్లేదని, అతను ఆఫ్ఘనిస్తాన్లో ఉండవచ్చని పాకిస్తాన్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇటీవలే ప్రకటించారు. తమ వద్ద నివసిస్తున్నాడని భారత్ వాదించడంలో అర్థం లేదని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ గడ్డ పై అతను కనిపిస్తే భారత్‌కు అప్పగిస్తామనీ ఆయన అన్నారు. ఈ ప్రకటన వెలువడిన అతి కొద్ది రోజుల్లోనే మసూద్ అజర్ పీఓకేలో కనిపించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2016 పఠాన్ కోట్ వైమానిక బేస్ స్టేషన్, 2019 పుల్వామా దాడితో సహా అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు మసూద్ అజార్ సూత్రధారి అనే ఆరోపణలు ఉన్నాయి. పుల్వామా దాడిలో 40 మందికి పైగా సైనికులు మరణించిన విషయం తెలిసిందే. భారత్ కు అతను మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్. అతని కదలికలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నాయి భారత నిఘా ఏజెన్సీలు. బహవల్పూర్లో అజర్ కు రెండు స్థావరాలు ఉన్నాయి. అందులో ఒకటి– జామియా సుభాన్ అల్లా, ఇది జైష్ ప్రధాన కార్యాలయం. ఆపరేషన్ సింధూర్ సమయంలో దీన్ని భారత్ నేలకూల్చింది. మరొకటి జామియా ఉస్మాన్ అలీ మసీదు, ఇది జనసమ్మర్ధ ప్రాంతంలో ఉంది. ఇక్కడ అతని పూర్వీకుల నివాసం కూడా. జామియా సుభాన్ అల్లా పై భారత దాడుల్లో అజర్ కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు మరణించారని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. భారత్, అమెరికా, ఐక్యరాజ్యసమితి అతని పై అనేక ఆంక్షలు విధించాయి. పాకిస్తాన్లో సురక్షితంగా తలదాచుకున్న ఉగ్రవాదుల్లో మసూద్ అజర్ ఒక్కడే కాదు. మరో ఉగ్రవాది, హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ కూడా ఇస్లామాబాద్లో నివసిస్తోన్నట్లు కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పాక్ నుండి తన ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్నట్లు నిర్ధారించింది.

# జనసేన ప్రతీ ఇంటికి వెళ్లేలా షెడ్యూల్ ఖరారు

**తాడేపల్లి జులై 18:**
ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. చాలా రోజుల తరువాత పార్టీ పైన పవన్ ఫోకస్ చేసారు. ఎన్నికల్లో 21 స్థానాలు గెలిచిన తరువాత పార్టీ ప్లీనరీ మినహా కీలక సమావేశాలు జరగలేదు. ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తి కావటంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితుల పై సర్వే నివేదికలు తెప్పించుకున్నారు. పరిస్థితి అర్థం చేసుకున్న పవన్ ఒక నిర్ణయానికి వచ్చారు. అందులో భాగంగా కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు కూటమి లో కీలక మలుపుగా మారనుంది. 2024 ఎన్నికల్లో కూటమిలో భాగస్వామిగా 21 సీట్లకే జనసేన పరిమితం అయింది. పోటీ చేసిన రెండు ఎంపీ, 21 అసెంబ్లీ స్థానాల్లోనూ పార్టీ విజయం సాధించింది. పవన్ తో సహా మరో ఇద్దరు మంత్రులు అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 13 నెలలు పూర్తయింది. మరి కొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు జరుగుతోంది. అటు బీజేపీ ఏపీ కేంద్రంగా తమ బలం పెంచుకునే వ్యూహాలను అమలు చేస్తోంది. టీడీపీ ఇప్పటికే ఏడాది పాలన లో తమ సక్సెస్ వివరిస్తూ తొలి అడుగు పేరుతో తమ పార్టీ నేతల ను ప్రతీ ఇంటికి పంపిస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన దూరంగా ఉంటున్నాయి. మరో 15 ఏళ్లు కూటమి కొనసాగుతుందని చెబుతున్న పవన్ ఇప్పుడు ఆసక్తి కర అడుగులు వేస్తున్నారు. ఇంటింటికీ జనసేన పవన్ ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసుకొని ఇక పూర్తిగా పార్టీ కోసమే సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఎన్నికలు పూర్తయిన తరువాత పవన్ పార్టీ కోసం అంతగా సమ యం కేటాయించ లేదు. క్షేత్ర స్థాయిలో ఏడాది పాలన, తన పార్టీ ఎమ్మెల్యేల పని తీరు, ప్రజా భిప్రాయం పైన పవన్ సర్వే నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. అదే సమయంలో కూటమి



పార్టీల సమన్వయం పైన ఆరా తీసారు. వీటిని పరిగణ లోకి తీసుకున్న పవన్ ఇక ఇప్పటి నుంచే పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సెప్టెంబర్ నుంచి పూర్తిగా పార్టీ పై దృష్టి సారించాలని పవన్ డిసైడ్ అయ్యారు. కూటమిలో కొనసాగుతూనే తమ పార్టీ బలం పెంచుకోవటం పైన వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. భవిష్యత్ లెక్కలు రాజకీయంగా భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా, తన బలం నిరూపించుకునే విధంగా పవన్ ఆలోచన చేస్తున్నారు. అందులో భాగంగా ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో 60 నియోజకవర్గాల్లో సర్వే చేయించిన పవన్ వాటిల్లో 45 స్థానాల్లో బలం ఉన్నట్లు గా గుర్తించినట్లు సమాచారం. దీంతో, త్వరలోనే జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షుల నియామకంతో పాటుగా క్షేత్ర స్థాయిలో మరింత బలం పెంచుకునేలా కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇక, జనసేన ప్రతీ ఇంటికి వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేయనున్నారు. ఇప్పుడు కూటమిలో పవన్ తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది.

## మంత్రి వస్తున్నారని.... ముస్తాబు



**చోడవరం పెన్ సత్తా జూలై18:**
రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం చోడవరం రానున్నారు. స్థానిక లక్ష్మీపురం రోడ్లో ఉన్న కోణాం గెస్ట్ హౌస్ ప్రక్కన ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్యాలయాలు వద్ద మంత్రి వస్తున్నారని శుక్రవారం సాయంత్రం హడావుడిగా ముస్తాబు చేశారు. జెసిబి తో నీటిపారుదల శాఖ కార్యాలయం వద్ద, డబ్ల్యూ.ఎస్.ఎం సబ్ డివిజన్ కార్యాలయం వద్ద క్లీన్ చేయించారు. ఎన్నడూ లేనిది ఇలా చేయించడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అప్పుడప్పుడు మంత్రులు వస్తే బాగుండేదని అంటున్నారు.

# ఏపీలో ఇంటి నిర్మాణ అనుమతుల పై శుభవార్త

**అమరావతి జులై 18:**

ఏపీలో పరిపాలన సులభతరం చేయడంతో పాటు, ప్రజలకు సేవలను త్వరితంగా అందించడానికి సంకల్పించిన ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు సొంతింటి కల నిజం చేసుకోవడానికి తీపి వార్త చెప్పింది. ఇక పై అనుమతుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా, కొత్తగా స్వీయ ధ్రువీకరణ పథకాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఇంటి నిర్మాణ అనుమతులకు స్వీయ ధృవీకరణ పథకం ప్రభుత్వం ఈ మేరకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. నగరాలు పట్టణాలలో ఇల్లు కట్టుకునే వారికి ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం చాలా ఉపయోగ పడుతుంది. పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కల తీరుతుంది. ఇల్లు, భవనాలు నిర్మించాలి అనుకునే వారు స్థలానికి సంబంధించిన డాక్యు మెంట్లను, ఎక్కడైతే ఇంటి నిర్మాణం చేయాల చేయాలను కుంటున్నారో ఆ ఖాళీ స్థలానికి సంబంధించిన ఫోటో, పన్ను రసీదు వంటివి లైసెన్స్ ఉన్నటువంటి సాంకేతిక నిపుణులకు ఇవ్వాలి. ఇంటి నిర్మాణ అనుమతి ఇక పై ఈజీ వాటి పై సంతకాలు చేసి, ఫీజులు చెల్లిస్తే ఎల్ పి టి ఇంటి ప్లాన్ గీసి, అవసరమైన పత్రాలను జతచేసి ఫీజు చెల్లించిన రసీదు తో సహా డీపీఎంఎస్ డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో వాటిని అప్లోడ్ చేస్తారు. ఆ తర్వాత వెంటనే ఇంటి నిర్మాణ అనుమతి ప్రొసీడింగ్ కాపీ వచ్చేస్తుంది. ప్రొసీడింగ్ కాపీ తీసుకున్న తర్వాత ఇంటి నిర్మాణ పనులను మొదలు పెట్టొచ్చు. ఇక ఈ విధానంలో చాలా సులభంగా ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు అయితే ఇదే సమయంలో అనుమతులను సులభతరం చేసిన ప్రభుత్వం, గృహనిర్మాణం విషయంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు



చేస్తే నోటీసులు ఇచ్చి, అనుమతులను రద్దు చేస్తామని ప్రకటించింది. అంతేకాదు తప్పుడు పత్రాలతో అనుమతులు తీసుకుంటే ఎల్ టి పి ల లైసెన్సును కూడా ఐదేళ్లపాటు రద్దు చేస్తామని ప్రభుత్వ హెచ్చరించింది. నిర్మాణాలకు అనుమతులను సులభతరం చేసి, రూల్స్ అతిక్రమిస్తే క్షమించేది లేదని తేల్చి చెప్పింది. అలా చేస్తే అనుమతులు రద్దు కచ్చితంగా ప్రతి ఒక్కరూ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేయాలని ఇల్లు నిర్మాణం చేసేటప్పుడు ఎల్ టి పి లు పరిశీలించి టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ కు రిపోర్ట్ చేస్తారని, అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఇంటి నిర్మాణాలను పరిశీలించి, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం పేర్కొంది. ఒకవేళ ఇల్లు, భవనాలు నిర్మించే ప్రదేశంలో నిబంధనల ప్రకారం ఖాళీ స్థలం వదలడంలో తేడా చేసినా, ఒకవేళ పర్మిషన్ లేకుండా అదనపు ఫ్లోర్లు నిర్మించినా భవనానికి సంబంధించిన అనుమతులను రద్దు చేసి చర్యలు తీసుకుంటారు.

# సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ విజయ కృష్ణన్

### అశ్రద్ధ చూపిన అధికారుల పై కఠిన చర్యలు తీసుకుంటాం.

### ఇక పై ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం నిషేధం.



**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 18:**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యాధుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంపిడిఓలు, లైన్ విభాగాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు అధికంగా ప్రబలే ప్రమాదం ఉండటంతో గ్రామాల్లో నీరు నిలిచే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించాలి అన్నారు. బ్లీచింగ్ సామగ్రిని విస్తృతంగా వినియోగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని, గ్రామాల పారిశుధ్యం, దోమల నివారణకు నిరంతర చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది సహకారంతో నిర్వహించాలన్నారు. రాపిడ్ కిట్ల ద్వారా వ్యాధుల నిర్ధారణ పరీక్షలు ముమ్మరంగా నిర్వహించి, వ్యాధుల మూలాలను గుర్తించి నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. మెడికల్ కిట్లు సమయానికి అందుబాటులో ఉంచి, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పురపాలక సంఘాల్లో యాంటీ లార్వా, ఫాగింగ్ ఆపరేషన్లు విస్తృతంగా చేపట్టి కాలువలు, డ్రైన్లలో మందుల పిచికారీ చేయాలని ఆదేశించారు. పల్లె, పట్టణ ప్రాంతాల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని, అంగన్ వాడీలు, వసతి గృహాల ప్రాంగణాల్లో దోమల పెరుగుదలకు కారణమవుతున్న గడ్డి, చెత్తను ఉపాధి హామీ పనుల్లో భాగంగా తొలగించాలని పేర్కొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటిస్తూ చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలను నివారించేందుకు నీటి పైపుల లీకేజీలను సరిచేయాలని, ప్రతి గ్రామంలో డ్రైనేజీలను పరిశీలించి ఎక్కడా నీరు నిలవకుండా బ్లీచింగ్ చేయాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పటిష్టంగా నిర్వహించాల్సిందిగా తెలిపారు. స్వచ్ఛత కోసం అవసరమైన క్లాప్ మిత్రులను నియమించి వారికి జీతాలు సమయానికి చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రోజువారీ గ్రామాల్లో చేయాల్సిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తే వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదని, ఎటువంటి అశ్రద్ధను సహించబోమని హెచ్చరించారు. రేపు మూడవ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క అధికారి తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ఇక పై జిల్లా లోని ప్రభుత్వ కార్యాలయాలు, అధికార సమావేశాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగం నియంత్రణకు సాధ్యమైనంత వరకు పునర్వినియోగించదగిన పదార్థాలు ఉపయోగించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిపిఒ, డిపిఆర్సీ కోఆర్డినేటర్, జి.ఎస్.డబ్ల్యూఎస్, గ్రామీణ నీటి సరఫరా, ఏపీ ఈపీడీసీఎల్, డ్వామా ఏపీడి, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శంకర్ కంటి ఆసుపత్రిని సందర్శించినఅయ్యన్న పాత్రుడు

**పెందుర్తి పెన్ సత్తా జులై 18:**


నియోజకవర్గం 93 వ వార్డులో ఉన్న శంకర్ కంటి ఆసుపత్రిని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు శుక్రవారం సందర్శించారు. నర్సీపట్నంలో ఇటీవల నిర్వహించిన గో హాస్పిటల్స్ హైదరాబాద్ వారిచే మెగా వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న 50 మందిని గుర్తించగా, వారిలో 22 మందిని ఉచితంగా శస్త్రచికిత్సల కోసం శంకర్ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం వీరికి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా స్పీకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఉచిత కళ్లద్దాలు, మందులు, పళ్లులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 28 లక్షల మందికి కంటి సంబంధిత వైద్య సేవలు అందించారు. ఇందులో 4.84 లక్షల కంటి శస్త్రచికిత్సలు కాగా, వాటిలో 2.79 లక్షల మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. 1.20 లక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా, ఇంకొన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల లోని 3.21 లక్షల మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమైనవి. ఇది లాభాపేక్షలేని తపస్సు. మారుమూల గ్రామాల్లో సైతం సేవలు విస్తరిస్తూ, వేలాది మంది కనులు వెలుగులుగాలవుతున్నారు. ఇటువంటి ఫౌండేషన్లకు రాష్ట్రంలోని ధనికులు సహకరించాలి అని అన్నారు. చాలామంది అవగాహన లేక ఈ సేవలను వినియోగించు కోలేకపోతున్నారని, అందుకే మేము ప్రచారం చేస్తున్నాం అన్నారు. చివరి దశలో అందరికీ నేత్ర చికిత్సలు అవసరం అవుతాయి. వాహనం ఏర్పాటు చేసి, శస్త్రచికిత్సలు పూర్తి చేసి, ఇంటికి క్షేమంగా తరలించడమే కాదు, ఉచితంగా మందులు, కళ్లద్దాలు కూడా అందిస్తున్నారు. శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శంకరరావు కుమారుడు శ్రీ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యం కొనసాగుతుండటం అభినందనీయమన్నారు. ఇటీవల నర్సీపట్నంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. మిగతా రోగుల శస్త్రచికిత్సలు కూడా త్వరలో పూర్తి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.





## దుర్గ అమ్మవారికి శాఖంబరి అలంకరణ

**అనకాపల్లి పెన్ సత్తా జులై 18:**



సతతకంపట్టు, గవరపాలెం, కొలువైన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం అష్టమి తిది శుక్రవారం సందర్భంగా ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాకులు కాంగ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు సౌజన్యంతో కనక దుర్గ అమ్మవారికి శాఖంబారి అలంకరణ చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపకులు పి వి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్ట వరాహ నూకరాజు, ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ( బాబు) పంతులు, అలంకరణ కర్త ఉదయగిరి చంద్రశేఖర్ అభినందనలుతో గౌరీపరమేశ్వరుల కమిటీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా అల్లం

### జనసేన పార్టీలో కష్టపడిన వారికి అందలం

**చోడవరం పెన్ సత్తా జులై18:**



జనసేన పార్టీని నమ్ముకుని జనాల్లో తిరుగుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఒక కార్యకర్తను ఆ పార్టీ నేతలు నాయకున్ని చేశారు. చోడవరం మండలం గోవాడ గ్రామానికి చెందిన అల్లం రామ అప్పారావు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన కష్టాన్ని ఆ పార్టీ నేతలు గుర్తించి ఆయన సతీమణి అల్లం మాధవి కి చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రకటించింది. చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా అల్లం మాధవిని చేయడంతో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పి.వి.ఎస్.ఎన్ రాజ రాజు అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం అల్లం విశేషంగా కృషి చేసినందుకు పార్టీ నేతలు అతను సేవలు గుర్తించి మార్కెట్ చైర్మన్ పదవిని కేటాయించారు. అంచెలంచులుగా ఎదుగుతున్న అల్లం రామ అప్పారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుకు ధన్యవాదములు తెలియజేస్తున్నానని, చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పి.వీ.ఎస్.ఎన్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ కోసం తను కష్టపడుతున్న కృషిని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ ఇన్చార్జి పి.వీ.ఎస్.ఎన్ రాజు చెప్పడం వలనే తనకు ఈ పదవి వచ్చిందని పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. శుభాకాంక్షలు..... చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా అల్లం రామ అప్పారావు భార్య అల్లం మాధవిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో రామ అప్పారావుకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమికి నాయకులు, కార్యకర్తలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## టిడ్కో చైర్మన్ ను కలిసిన జనసేన పివిఎస్ఎన్ రాజు

చోడవరం పెన్ సత్తా జూలై18: ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ను జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్ రాజు కలిసి చోడవరం పట్టణంలో నివాస గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్న టిడ్కో చైర్మన్ కు చోడవరం పట్టణంలో నివాస గృహాలు లేక ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో జనసేన పీవీఎస్ఎన్ రాజు ఆయన దృష్టికి తీసుకువెళ్లి గృహాలు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా జనసేన రాజును, ఆయన చేస్తున్న సేవలను చైర్మన్ అజయ్ కుమార్ అభినందించారు.



పెన్ సత్తా
శనివారం 19-07-2025

# అమెరికా చర్యను స్వాగతించిన భారత్..



న్యూ దిల్లీ జులై 18 :
ప్రపంచం మొత్తాన్నీ ఉలిక్కిపడేలా చేసిన ఉదంతం.. పహల్గామ్ ఉగ్రదాడి. 26 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదుల ఘాతుకానికి అమెరికా మొదలుకుని ఆఫ్ఘనిస్తాన్ దాకా దాదాపుగా అన్ని దేశాలు స్పందించాయి, భారత్ కు అండగా నిలిచాయి. ఉగ్రవాద నిర్మూలనకు సహకరిస్తామని వెల్లడించాయి. ఈ దిగ్భ్రాంతికర ఘటనను కేంద్ర ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణన లోకి తీసుకుంది. పాకిస్తాన్ పై కఠిన ఆంక్షలను విధించింది, ఇండస్ రివర్ ట్రీటీ సహా పలు కీలక నిర్ణయాలను అమలులోకి తీసుకొచ్చింది. అట్టారీ-వాఘా సరిహద్దు చెక్ పోస్ట్‌ను మూసివేయడమే కాకుండా దేశంలో నివసిస్తున్న పాకిస్తానీయులనూ స్వదేశానికి వెళ్లిపోవాలంటూ ఆదేశించింది. ఈ దాడి ఘటనలో భారత్ తాజాగా తిరుగు లేని విజయాన్ని అందుకుంది. ఈ ఘాతుకానికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (ఉగ్ర సంస్థ టిఆర్ఎఫ్)ను అమెర అమెరికా అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది. విదేశీ ఉగ్రవాద సంస్థ (ఎఫ్టిఓ), స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్డిజిటి)గా ప్రకటించింది. దీని పై ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో అల్-షబాబ్, బోకో హరామ్, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్), హమాస్, హిజ్బుల్లా, ఇస్లామిక్ జిహాద్ యూనియన్ వంటి ఇతర భయానక ఉగ్రవాద సంస్థల జాబితాలో టీఆర్ఎఫ్ కూడా చేరినట్టయింది. అటు పాకిస్తాన్ కూ బిగ్ షాక్ ఇచ్చినట్టే అయింది. ఈ ఏడాది ఏప్రిల్ 22 వ తేదీన పహల్గామ్‌లో జరిగిన దారుణ ఉగ్రదాడికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా తీసుకున్న నిర్ణయం ఉగ్రవాదం పై పోరాటంలో భారత్ సాధించిన ఘన విజయంగా చెప్పుకోవచ్చు. పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారని, ఈ మేరకు టీఆర్ఎఫ్ ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా గుర్తించినట్లు మార్కో రూబియో తెలిపారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం పట్ల భారత్ హర్షం వ్యక్తం చేసింది, దీన్ని స్వాగతించింది. టీఆర్ఎఫ్ ను అంతర్జాతీయ ఉగ్రవాద గ్రూపుల జాబితాలో చేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు అమెరికా లోని భారత రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఉగ్రవాదం, ఉగ్రవాదుల కార్యకలాపాలు, దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సహించబోయేది లేదని పేర్కొంది. ఉగ్రవాదం పై సుదీర్ఘకాలంగా పోరాటం సాగిస్తోన్నామని గుర్తు చేసింది. ఈ విషయంలో ప్రపంచ దేశాల మద్దతును సైతం కూడగట్టు కుంటున్నామని పేర్కొంది. టీఆర్ఎఫ్ వంటి కరడు గట్టిన ఉగ్రవాద సంస్థకు వ్యతిరేకంగా అమెరికా తీసుకున్న నిర్ణయం- ఉగ్రవాదం పై పోరాడటానికి నిదర్శనమని ఎంబసీ వ్యాఖ్యానించింది. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి తాజా ఉదాహరణగా పేర్కొంది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థగా అభివర్ణించింది ఎంబసీ. పహల్గామ్ దాడి అనంతరం భారత చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అమెరికాలో పర్యటించారు. అక్కడి అధికారులతో చర్చలు జరిపారు. అదే సమయంలో, కాంగ్రెస్ లోక్ సభ సభ్యుడు శశి థరూర్ నేతృత్వంలో ఎంపీలతో కూడిన ఏడు బృందాలు, దాదాపుగా అన్ని దేశాల్లో పర్యటించాయి. పహల్గామ్ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలకు వివరించాయి. టీఆర్ఎఫ్ ఉగ్రవాద కార్యకలాపాలను తెలియజేస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశాయి. అనంతరం విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ కూడా క్వాడ్ సమ్మిట్ కోసం అమెరికాలో పర్యటించారు. మార్కో రూబియోతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో టీఆర్ఎఫ్ ప్రత్యక్ష ప్రమేయం గురించి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికీ తెలియజేసింది. తద్వారా అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచే ప్రయత్నం చేసింది. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా గుర్తించడం వల్ల చట్టపరంగా చాలా కఠినమైన పరిణామాలను టీఆర్ఎఫ్ ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఆ సంస్థకు అమెరికన్లు లేదా సంస్థలు ఎటువంటి సహాయం అందించకుండా ఆర్థికపరమైన ఆంక్షలు ఎదుర్కోవలసి వస్తుంది. ఈ సంస్థకు మద్దతు తెలిపే వారికి అమెరికాలో ప్రవేశం లభించదు.

## ఓఆర్ఆర్పై ఘోర ప్రమాదం... ముగ్గురి మృతి

రంగారెడ్డిరంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిభట్ల వద్ద ఓఆర్ఆర్పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరోకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను కావలి బాలరాజు, గుగులోత్ జనార్ధన్, మాలోత్ చందులాల్గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని కారులోనుంచి అతికష్టంమీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 1.17 కోట్ల ఆధార్ కార్డులు రద్దు..

### వాటిల్లో మీ నెంబర్ ఉందా..? ఇలా చెక్ చేసుకోండి..



ఇంటర్నెట్ డెస్క్ : ప్రతి భారతీయుడికి ఆధార్ కార్డు తప్పనిసరి. అన్నింటికి ఆధార్ ప్రామాణికంగా మారిపోయింది. అయితే తాజాగా దాదాపు 1.17 కోట్ల ఆధార్? కార్డు లను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) రద్దు చేసింది. మరణించిన వారి ఆధార్ నంబర్లను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇప్పటివరకు 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 1.55 కోట్ల మరణాలు రికార్డుల్లో నమోదయ్యాయని వాటిల్లో 1.17 కోట్ల ఆధార్ నంబర్లను రద్దు చేసినట్లు యూఐడీఏఐ తెలిపింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మరణించినవారి ఆధార్ కార్డులను రద్దు చేయకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ కార్డులు దుర్వినియోగం అవుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దాంతో మరణించిన వారి ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసినట్లు పేర్కొంది. ఇప్పటివరకు 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 1.55 కోట్ల మరణాలు రికార్డుల్లో నమోదు కాగా వాటిల్లో 1.17 కోట్ల ఆధార్ నంబర్లను రద్దు చేసినట్లు యూఐడీఏఐ తెలిపింది. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి కూడా మరణ రికార్డులను సేకరించే యోచనలో ఉన్నట్లు యూఐడీఏఐ పేర్కొంది. యూఐడీఏఐ భారత రిజిస్ట్రార్ జనరల్ ను ఆధార్ నంబర్లతో అనుసంధానం అయిన మరణాల రికార్డులను తెలపాలని అభ్యర్థించింది. దీని ద్వారా సిటిజన్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ ను ఉపయోగించి 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి సుమారు 1.55 కోట్ల మరణాల రికార్డులను సేకరించింది. వీటిల్లో ధ్రువీకరణ తర్వాత సుమారు 1.17 కోట్ల ఆధార్ నంబర్లను అధికారులు డీయాక్టివేట్ చేశారు. సిఆర్ఎస్ తో అనుసంధానం లేని ప్రాంతాలలోనూ ఇదే విధమైన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మరి మీ ఆధార్ యాక్టివ్?గా ఉందా లేదా అనేది ఈ విధంగా చెక్ చేసుకోండి. మొదట యూఐడీఏఐ https://myaadhaar.uidai.gov.inఅధికారిక వెబ్ సైట్ ను సందర్శించి, ఆ తర్వాత వెరి ఫై ఆధార్ నంబర్ అనే సెక్షన్ పై క్లిక్ చేసి.. మీ 12 అంకెల ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి క్యాప్చాను నింపాలి. అనంతరం ప్రొసీడ్ టు వెరి ఫై అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మీ ఆధార్ యాక్టివ్?గా ఉందా లేదా చెక్ చెక్ చేసుకోవచ్చు.

# ఆర్మీ చేతికి ఏకే 203.. నిమిషానికి 700 రౌండ్లు..




ఏకే 203 రైఫిల్ : ఏకే 47, ఏకే 56 గన్ ల కంటే ఏకే 203 గన్ లు ఎంతో అధునాతన మైనవి. ఇండియన్ స్మాల్ ఆర్మ్స్ సిస్టమ్ రీ ఫైల్స్(ఐయెన్ఎస్ఏఎస్)ను ఏకే 203 గన్ లు రీప్లేస్ చేయనున్నాయి. గన్ ల్లో ఏకే 47 లకు ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 70 ఏళ్ల క్రితం తయారైన ఈ ఆటోమేటిక్ రైఫిల్ ఇప్పటికీ టాప్ పొజిషన్‌లో ఉంది. ప్రపంచం నలుమూలల ఉన్న అన్ని దేశాల ఆర్మీలు ఏకే 47 ను వాడుతున్నాయి. అయితే, ఇండియన్ ఆర్మీ ఏకే 47 లకు స్వస్తి చెప్పే సమయం వచ్చింది. ది ఇండో - రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏకే 203 మిషిన్ గన్నులను తయారు చేసింది. ఉత్తరప్రదేశ్, అమేథిలో తయారు అయిన వాటికి 'శేర్' అని పేరు పెట్టారు. సదరు కంపెనీ 5,200 కోట్ల కాంట్రాక్ట్ కింద సాయుధ బలగాలకు ఆరు లక్షల గన్ లను సరఫరా చేయనుంది. ఈ విషయం పై ఐ.ఆర్.ఆర్.పి.ఎల్ చీఫ్ మేజర్ జనరల్ ఎస్కే శర్మ మాట్లాడుతూ.. ది ఇండో - రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 5,200 కోట్ల ఒప్పందం జరిగిందని, కంపెనీ ఆరు లక్షల గన్నులను సప్లై చేస్తుందన్నారు. 2030 డిసెంబర్ నాటికి గన్ ల సప్లై పూర్తి చేయాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటి వరకు 48 వేల గన్ లు డెలివరీ అయ్యాయి. మరో రెండు, మూడు వారాల్లో మరో 7 వేల గన్నులు సరఫరా అవుతాయి. ఈ డిసెంబర్ నాటికి 15 వేల గన్నులు డెలివరీ అవుతాయి అని అన్నారు. ఏకే-203 'షేర్' రైఫిల్ విశేషాలు. ఏకే 47, ఏకే 56 గన్ ల కంటే ఏకే 203 గన్ లు ఎంతో అధునాతనమైనవి. ఇండియన్ స్మాల్ ఆర్మ్స్ సిస్టమ్ రీఫైల్స్ ను ఏకే 203 గన్ లు రీప్లేస్ చేయనున్నాయి. ఇన్‌సాస్‌లో 5.56-45 ఎమ్ఎమ్ క్యాడ్‌రిజ్ ఉంటే.. ఏకే 203లో 7.62-39 ఎమ్ఎమ్ క్యాడ్‌రిజ్ ఉంటుంది. ఏకే 203 మ్యాగజైన్‌లో 30 క్యాడ్ రిజ్‌లు పెట్టు కోవచ్చు. ఇన్‌సాస్ బరువు 4.15 కేజీలు ఉంటే.. ఏకే 203 గన్ ల బరువు 3.8 కేజీలు మాత్రమే ఉంటుంది. పొడవు విషయానికి వస్తే బట్ స్టాక్ లేకుండా 705 మిల్లీ మీటర్లు ఉంటాయి. ఈ గన్నుల రేంజ్ 800 మీటర్లు. వీటిని ఎల్ఓసీ, ఎల్ఓఏసీతో పాటు మిగితా సరిహద్దు ప్రాంతాల్లోని సైనికులు వాడనున్నారు.

# బౌద్ధుల పై లైంగిక వల వేసిన కిలాడీ లేడి

### న్యూడ్ పిక్స్ తో బెదిరించి

### 102 కోట్ల వసూల్ చేసిన కిలాడీ అరెస్టు.



థాయిలాండ్ : బౌద్ధ సన్యాసులను లైంగిక సంబంధాల్లోకి దించి డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఓ మహిళను థాయిలాండ్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. ఆసియా దేశం థాయిలాండ్ లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే చర్చ. నిత్యం బుద్ధుడి ధ్యానంలో మునిగితేలే బౌద్ధ భిక్షువులు, సన్యాసులు ఓ మహిళ వలలో పడ్డారు. ఆమెతో కలిసి సన్నిహిత సంబంధాలు నెరిపారు. వీరితో తీసుకున్న ఆ ఫొటోల్ని చూపి బెదిరించి వారి నుంచే 102 కోట్లు వసూలు చేసిందా కిలాడీ. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగం లోకి దిగారు. ఆ మహిళను అరెస్టు చేశారు. ఇప్పుడు ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. బౌద్ధ సన్యాసులను లైంగిక సంబంధాల్లోకి దించి డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేస్తున్న ఓ మహిళను థాయిలాండ్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. బౌద్ధ సన్యాసులు బ్రహ్మచర్యం పాటించాలనే నియమాన్ని ఉల్లంఘించడంతో ఈ వ్యవహారం ప్రజల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాయల్ థాయ్ పోలీస్ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అందించిన వివరాల ప్రకారం ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న 9 మందికి పైగా మఠాధిపతులు, సీనియర్ సన్యాసులను పదవుల నుంచి తొలగించారు. విలావన్ ఎమ్సావత్ అనే 30 ఏళ్ల మహిళను పోలీసులు ఉత్తర బ్యాంకాక్ లోని నాన్‌థబురిలో ఉన్న తన విలాసవంతమైన ఇంటిలో అరెస్టు చేశారు. ఆమె పై దోపిడీ, మనీలాండ రింగ్, దొంగిలించబడిన వస్తువులను తిరిగి దోపిడీ చేసిన ఆరోపణలు ఉన్నాయి. మిస్ గోల్ఫ్ గా పోలీసులు పిలుస్తున్న ఆమె కనీసం తొమ్మిది మంది బౌద్ధ సన్యాసులతో లైంగిక సంబంధాలు పెట్టుకున్నట్లు వెల్లడించారు. దర్యాప్తులో దొరికిన ఆమె ఫోన్లలో ఇతర బౌద్ధ నాయకులతో ఉన్న మెసేజ్ లు, వీడియోలు కూడాబయట పడ్డాయి. బ్లాక్ మెయిల్ ద్వారా సంపాదించిన డబ్బును చట్ట విరుద్ధమైన ఆన్ లైన్ జూదంలో ఆమె విచ్చలవిడిగా ఖర్చు చేసినట్లు కూడా గుర్తించారు. కొందరు సన్యాసులు ఈ విలావన్ తో సంబంధం ఉన్నట్లు అంగీకరించారని తెలుస్తోంది. సోషల్ మీడియా ద్వారా ఈ సన్యాసుల్ని సంప్రదించిన ఆమె వారికి డబ్బు, విలాసవంతమైన వస్తువుల ఆశచూపి లైంగికంగా వశపర్చుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఫొటోలు కూడా తీసుకుంది. వీటి సాయంతో వారిని బెదిరించి 102 కోట్లు వసూలు చేసేసింది. తన ఇంటిలో అనేక మంది బౌద్ధ సన్యాసులతో లైంగిక చర్యల్లో పాల్గొన్న 80 వేల ఫోటోలు, వీడియోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలు విలావన్ ఎమ్సావత్ ఓ సన్యాసితో తనకు పిల్లలు కూడా ఉన్నారని విచారణలో తెలిపింది. ఆమె బ్లాక్ మెయిల్ కు పాల్పడటంతో బ్యాంకాక్ లోని ఒక మఠాధిపతి సన్యాస జీవితం నుండి అర్ధాంతరంగా వైదొలిగాడు. దీంతో విచారిస్తే ఈ మొత్తం వ్యవహారం బయటికి వచ్చింది. సన్యాసులతో లైంగిక సంబంధాలు పెట్టుకునే మహిళల పై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీలుగా చట్టాన్ని సవరించాలని థాయిలాండ్ సెనేట్ కమిటీ ప్రతిపాదించింది.

## సుపరిపాల తొలి అడుగు

చోడవరం పెన్ సత్తా జూలై18:
స్థానిక ప్రేమ సమాజం, బానయ్య కోనేరు తదితర ప్రాంతాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు ఆదేశాల మేరకు చోడవరంలోని ప్రేమ సమాజం తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరపల్లి వెంకట అప్పారావు, బొబ్బిలి శ్యామ్, నేమాల హరి, పొట్నూరు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



7

PEN SATTA
Telugu Daily

పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

శనివారం 19-07-2025

# రష్యాపై 18 వ రౌండ్ ఆంక్షల ప్యాకేజీ పై ఇయు సంతకం

బ్రస్సెల్స్ : రష్యా పై 18 వ రౌండ్ ఆంక్షలను విధించేందుకు ఇయు దేశాలు సిద్ధమయ్యాయి. రష్యా పై ఆంక్షలను విధించే కొత్త ప్యాకేజీ పై ఇయు దేశాలు శుక్రవారం సంతకం చేశాయి. రష్యా నుండి చమురు ఎగుమతుల పై ధరల పరిమితిని తగ్గించడం కూడా ఈ ఆంక్షల్లో ఉంది. రష్యా పై ఇప్పటివరకు ఉన్న తీవ్రమైన ఆంక్షల ప్యాకేజీల్లో ఒకదాన్ని ఇయు ఆమోదించిందని ఇయు విదేశాంగ విధాన చీఫ్ కాజా కల్లాస్ పేర్కొన్నారు. ఈ ఆంక్షలు రష్యా యుద్ధ సామర్థ్యాన్ని బలహీనపరుస్తాయనే సందేశం స్పష్టంగా ఉందని అన్నారు. ఉక్రెయిన్ కు మద్దతు ఇవ్వడంలో యూరప్ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. రష్యా ఉక్రెయిన్ పై యుద్ధాన్ని ముగించే వరకు ఇయు ఒత్తిడి పెంచుతూనే ఉంటుందని అన్నారు.కొత్త ఆంక్షల్లో భాగంగా, ప్రపంచ వ్యాప్తంగా మూడవ దేశాలకు ఎగుమతి చేసే రష్యన్ చమురు ధర పరిమితిని మార్కెట్ విలువ కన్నా 15 శాతం తగ్గించేందుకు ఇయు అంగీకరించిందని దౌత్యవేత్తలు తెలిపారు. రష్యన్ బ్యాంకులతో లావాదేవీల పై నిషేధంతో పాటు ఉక్రెయిన్ యుద్ధ భూమిలో వినియోగించే ద్వంద్వ ఉపయోగ వస్తువుల ఎగుమతుల పై కూడా ఆంక్షలు ఉన్నట్లు తెలిపారు. కొత్త ఆంక్షలను శుక్రవారం తర్వాత ఇయు మంత్రులు అధికారికంగా ఆమోదించనున్నారు. రష్యా పై శుక్రవారం అంగీకరించిన కొత్త ఆంక్షలు తీవ్రమైనవని, రష్యాను కాల్పుల విరమణను ఆమోదించేలా చేస్తాయని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్‌నోయెల్ బారోట్ పేర్కొన్నారు. అమెరికాతో కలిసి తాము రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కాల్పుల విరమణ లోకి నెట్టివేస్తామని అన్నారు.



# స్టార్ లింక్ ఛార్జీల మోత, ఇండియాలో వాడుతారా?





బిజినెస్ డెస్క్ : స్టార్ లింక్ సేవలు భారత మార్కెట్లోకి వస్తున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు సమాధానం కొంత క్లిష్టమే. ప్రారంభ ధరలు చాలా మందిని ఆలోచింప జేసేవిగా ఉన్నాయి. ఇండియాలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు రూపురేఖలు మారబోతున్నాయి. ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ అందిస్తున్న స్టార్ లింక్ సేవలు త్వరలో భారత్ లో లభించనున్నాయి. ఇటీవలే భారత ప్రభుత్వానికి చెందిన ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) నుంచి ఈ ప్రాజెక్టుకు అనుమతి లభించింది. ఈ ఏడాది చివర్లో లేదా 2026 ప్రారంభంలో ఈ సేవలు వినియోగదారులకు అందుబాటు లోకి రానున్నాయి. ఈ సేవలు భారతదేశంలో ఇంటర్నెట్ లభ్యతను గణనీయంగా పెంచుతాయి అనడంలో సందేహం లేదు. స్టార్ లింక్ అనేది స్పేస్ ఎక్స్ అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ టెక్నాలజీ. పైన ఆకాశంలో తేలియాడుతున్న వందల శాటిలైట్ల ద్వారా భూమి పైన వినియోగ దారులకు ఇంటర్నెట్ అందించడమే దీని లక్ష్యం. ఇది ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, కనెక్టివిటీ లేని చోట్లకు అద్భుతమైన పరిష్కారం అవుతుంది. ప్రస్తుతం భూమి పై ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు చేరుకోలేని ప్రదేశాలకు ఇది ఒక విప్లవాత్మక మార్పును తీసుకురాగలదు. స్టార్ లింక్ సేవలు భారత మార్కెట్లోకి వస్తున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు సమాధానం కొంత క్లిష్టమే. ప్రారంభ ధరలు చాలా మందిని ఆలోచింప జేసేవిగా ఉన్నాయి. స్టార్ లింక్ కిట్ ధర: 33,000 వేలు దీంతో శాటి లైట్ డిష్, రౌటర్, పవర్ సప్లై వస్తాయి. నెలసరి ప్లాన్: 3,000 వేల నుంచి 4,200 వరకు ఉంటుంది. ఇన్‌స్టాలేషన్ ఖర్చు అదనంగా ఉండే అవకాశం ఉంది. ఈ ధరలు చూసి చాలామంది నిరుత్సాహపడే అవకాశం ఉంది. ప్రస్తుతం దేశీయ టెలికాం సంస్థలు అందిస్తున్న ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లతో పోల్చితే, ఇది చాలా ఖరీదైనదే. ఉదాహరణకు, భారతీయ నగరాల్లో నెలకు 500 - 1000 లోపే అధిక వేగంతో కూడిన ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. స్టార్‌లింక్ ధరలు వాటికంటే ఐదు నుంచి ఆరు రెట్లు ఎక్కువ. ధరలు అధికంగా ఉన్నప్పటికీ, స్టార్ లింక్ సేవలు ప్రధానంగా దూర ప్రాంతాల్లో, మారుమూల ప్రదేశాల్లో, కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో అమూల్యంగా మారతాయి. ఇది ప్రధానంగా అటవీ, పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఎక్కడైతే సాధారణ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు లేవో అక్కడ ఉపయోగ పడుతుంది. ఆర్మీ క్యాంపులు, రిమోట్ రీసెర్చ్ సెంటర్లు, మైనింగ్ ప్రదేశాలు వంటి వ్యూహాత్మక ప్రదేశాలకు చేరువ అవుతుంది. అంబులెన్స్‌లు, మిలిటరీ వాహనాలు, విపత్తు నిర్వహణ బృందాలు వంటి అత్యవసర సేవలకు అందించగలదు. కేంద్రీకృతంగా ఉండని గ్రామీణ స్కూల్స్, హెల్త్ కేర్ సెంటర్లు, ఇక్కడ విద్య , వైద్య సేవలను డిజిటల్‌గా అందించడానికి, సముద్రంలో ప్రయాణించే నౌకలు, లేదా ఎక్కడైతే స్థిరమైన ఇంటర్నెట్ అవసరమో అక్కడ స్టార్ లింక్ ఉపయోగపడుతుంది. ఈ వర్గాలకు, అధిక ధర ఒక సమస్య కాకపోవచ్చు, ఎందుకంటే వారికి ఇంటర్నెట్ లభ్యత అనేది ఒక ప్రాథమిక అవసరం, ఇది వారి కార్యకలాపాలకు కీలకమైనది. స్పీడ్ - లాటెన్సీ ఎలా ఉంటాయి? స్టార్ లింక్ సాధారణంగా 50 ఎంబిపిఎస్ నుంచి 250 ఎంబిపిఎస్ వరకు స్పీడ్‌ను అందించగలదు. లాటెన్సీ పింగ్ సుమారు 20 ఎంఎస్ నుంచి 50 ఎంఎస్ మధ్య ఉంటుంది. ఇది వీడియో కాల్స్, ఆన్ లైన్ గేమింగ్, అధిక డేటా అవసరమయ్యే అప్లికేషన్‌లకు సరిపోతుంది. మారుమూల ప్రాంతాల్లో ఈ స్పీడ్ చాలా అద్భుతంగా ఉంటుంది, ఎందుకంటే వారికి ప్రత్యామ్నాయంగా తక్కువ వేగంతో కూడిన, నమ్మశక్యం కాని ఇంటర్నెట్ మాత్రమే అందుబాటులో ఉండవచ్చు. స్టార్ లింక్ సేవలు భారతదేశంలో ఒక కొత్త ఇంటర్నెట్ యుగానికి నాంది పలకబోతున్నాయి.

## టీసీఎస్‌లో భయం.. భయం..

న్యూఢిల్లీ, జూలై 17: దేశీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తెచ్చిన కొత్త పాలసీ ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. గత నెల జూన్ 12న అమల్లోకి వచ్చిన ఈ విధానంలో 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ తాజాగా ముగిసింది. దీంతో సంస్థ ఉద్యోగులకు గుబులు పట్టుకుంటున్నది. వేలాది ఉద్యోగులు తమ భవిష్యత్తుపై అనిశ్చితిని చూడాల్సి వస్తున్నది మరి. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ పాలసీ వర్తిస్తుండటం గమనార్హం.ఏ ప్రాజెక్టులో భాగస్వామి కాకుండా ఏడాదిలో గరిష్ఠంగా 35 రోజుల కంటే ఎక్కువ రోజులు సంస్థలో పనిచేసే ఏ ఉద్యోగీ ఉండరాదు. అలా ఉన్నెట్టైతే వారి ఉద్యోగం రిస్క్‌లో పడ్డట్టే. ఫ్రెషర్లైతే ఉద్యోగాల్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అలాగే పైస్థాయి ఉద్యోగులైతే కిందిస్థాయికి దిగజారే వీలున్నది. సీనియర్ ఉద్యోగులకు పదోన్నతులు దక్కకపోవచ్చు. వేతనాలు, ఇతర అలవెన్సుల్లో కోతలుపడే అవకాశాలూ లేకపోలేదు. ఇక ఏడాది కాలవ్యవధిలో ప్రతీ ఉద్యోగి నేరుగా క్లెయింట్ లేదా ప్రాజెక్టుతో కనీసం 225 రోజులు తప్పక పనిచేయాల్సి ఉంటుంది. మిగతా సమయాన్ని ఇంటర్నల్ టాస్కులు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఏఐ-క్లౌడ్ టెక్నాలజీ వంటి కొత్త సాంకేతికతల్ని అందిపుచ్చుకోవడం, ఇతర కార్యకలాపాల కోసం వెచ్చించవచ్చు.కొత్త పాలసీతో తాము విపరీతమైన ఒత్తిడిలోకి వెళ్లిపోతున్నామని టీసీఎస్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆ టైమ్ లో ఈ జ్యూస్ లు తీసుకోండి..గొప్ప రిలీఫ్

హెల్త్ డెస్క్ : స్త్రీల జీవితంలో ప్రతినెలా ఋతుస్రావం (పీరియడ్స్) ఒక సాధారణ ప్రక్రియ. అయితే, ఈ సమయంలో నొప్పి, అలసట, బరువుగా అనిపించడం, తిమ్మిరి వంటి సమస్యలు చాలామందిని తీవ్రంగా బాధిస్తుంటాయి. ఇటువంటి వేళ, సరైన పోషకతత్వంతో కూడిన రసాలు (హెల్తీ జ్యూస్) తీసుకోవడం ద్వారా శరీరానికి ఉపశమనం కలిగించవచ్చు. ఈ నేపథ్యంలో కొన్ని సహజమైన, ఆరోగ్యప్రదమైన జ్యూస్‌లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.నారింజ రసం - ఇన్‌ఫ్లమేషన్‌కు చెక్: నారింజ జ్యూస్ లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీరం లోని మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. నారింజలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, ఒత్తిడిని తగ్గించడంలో, శరీరానికి శక్తినిచ్చే శక్తివంతమైన పదార్థాలుగా పని చేస్తాయి. ఋతుక్రమ సమయంలో తలనొప్పులు, మానసిక అలసటను తగ్గించడంలో ఇది సహాయకారి. పుచ్చకాయ జ్యూస్ - హైడ్రేషన్‌కు ఉత్తమ ఎంపిక:ఋతుస్రావం సమయంలో హైడ్రేషన్ చాలా ముఖ్యం. ఈ సమయంలో శరీరం నీరు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పుచ్చకాయ రసం శరీరాన్ని చల్లబరచి, నీటి లోపాన్ని తీర్చుతుంది. ఇందులో ఉండే సహజ చక్కెర శక్తినిస్తుంది. విటమిన్ ఏ, సి లు శరీరాన్ని టానిక్‌లా పని చేస్తాయి. క్యారెట్ జ్యూస్ -ఐరన్:ఋతుక్రమ సమయంలో శరీరం రక్తాన్ని కోల్పోతుంది. ఈ సమయంలో క్యారెట్ జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఐరన్‌ను తిరిగి నింపవచ్చు. క్యారెట్లలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించి శరీరాన్ని హల్కాగా అనిపించేలా చేస్తుంది. బెర్రీల రసం -యాంటీఆక్సిడెంట్ల పవర్: స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్ప్బెర్రీల వంటివి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి శరీరంలోని రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి.



పీరియడ్స్ సమయంలో వచ్చే అలసట, జీర్ణకోశ అసౌకర్యాన్ని తగ్గించడంలో బెర్రీ జ్యూస్‌లు ఎంతో మేలు చేస్తాయి. పైనాపిల్ జ్యూస్ - నొప్పి నివారణకు సహజ మార్గం: పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే సహజ ఎంజైమ్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండటం వలన శరీరం లోని నొప్పిని, మంటను తగ్గించడంలో సహాయ పడుతుంది. ఇది యూటరైన్ క్రమపద్ధతిని సౌమ్యంగా ఉంచి, పీరియడ్స్ సమయంలో నొప్పిని తగ్గిస్తుంది. ఋతుక్రమ సమయంలో స్త్రీల శరీరానికి అవసరమైన పోషకాలు, హైడ్రేషన్, శక్తిని అందించే ఈ జ్యూస్‌లు సహజంగా ఉపశమనం కలిగిస్తాయి. ఇవి రోజువారీ ఆహారంలో భాగంగా ఉండటం వల్ల మందుల పై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. సహజ మార్గాల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకునే మహిళలకు ఇవి మంచి పరిష్కారంగా నిలుస్తాయి .

## వాణిజ్య చర్చల్లో భారత్ జాగరూకతతో వ్యవహరించాలి రఘురామ రాజన్




న్యూ దిల్లీ : అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపే సమయంలో భారత్ మరింత జాగరూకతతో, తెలివిగా వ్యవహరించాల్సి వుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వృద్ధి 6-7 శాతం పరిధి లోనే స్థిరపడిందని, ప్రపంచ వాణిజ్య అనిశ్చితుల వల్ల కొంత శాతం ప్రభావితమయ్యే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయం వంటి కీలక రంగంలో వాణిజ్య చర్చలు చాలాకష్టమని తాను భావిస్తున్నానని అన్నారు. ప్రతి దేశం వ్యవసాయ దారులకు అధిక మొత్తంలో సబ్సిడీ ఇస్తుందని, కానీ మన దేశంలో వ్యవసాయ దారులు తక్కువగా ఉండవచ్చు, సబ్సిడీలు తక్కువగా ఉండవచ్చు. అదే సమయంలో దేశం లోకి అపరిమితంగా వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతైతే సమస్యలు సృష్టించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వారం ప్రారంభంలో వాషింగ్టన్‌లో భారత బృందం ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) కోసం ఐదవ రౌండ చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. భారతదేశంతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం అమెరికా ఇండోనేషియాతో ఖరారు చేసిన విధంగానే ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. ఇది భారత్ కు ఇబ్బంది కరంగా మారవచ్చు. ఇతర దేశాల నుండి మన దేశం లోకి పాల ఉత్పత్తులను స్వాగతిస్తున్నామని చెప్పడం కంటే మనం చేయగలిగింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. వీటన్నింటి దృష్ట్యా భారత్ చాలా జాగ్రత్తగా, తెలివిగా చర్చలు జరపడం అవసరమని అన్నారు. ఈ విషయంలో మన దౌత్యవేత్తలు దాని లోనే నిమగ్నమై ఉంటారని ఆశిస్తున్నానని అన్నారు. వాణిజ్య అనిశ్చితులు ఎగుమతులు, పెట్టుబడులు రెండింటికీ ప్రతికూలంగా ఉన్నాయని అన్నారు. కానీ అమెరికా వంటి కొన్ని ఇతర దేశాలకు భారతదేశం ప్రత్యామ్నాయ మార్గంగా భావించేంత వరకు వాటిలో అవకాశాలు కూడా ఉన్నాయని గుర్తుంచు కోవాలని సూచించారు.

## సిబిల్ స్కోర్ ఉందా?.. నెలకు రూ.85 వేల వరకు జీతం..




ఇంటర్నెట్ డెస్క్: బ్యాంకుల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు మంచి అవకాశం వచ్చింది. ఇటీవల బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఓబి ) 2,500 లోకల్ బ్యాంక్ ఆఫీసర్ (ఎల్బిఓ) పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మంచి వేతనం ఉన్న ఈ పోస్టులకు మీరు అప్లై చేశారా?. ఈ ఉద్యోగానికి అప్లై చేయాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలో ఇక్కడ తెలుసుకుందాం. డిగ్రీ పూర్తి చేసి మంచి సిబిల్ స్కోర్ ఉందా?. అయితే మీకు మంచి ఛాన్సుంది. ఎందు కంటే బ్యాంక్ ఆఫ్ బరోడా 2,500 లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు అప్లై చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే మొదలు కాగా.. ఆగస్టు 3 వరకు అప్లై చేసుకునే ఛాన్సుంది. ఈ పోస్టులకు అప్లై చేయాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలి, ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుందనే తదితర పూర్తి వివరాలను ఇక్కడ తెలుసుకుందాం. ముఖ్యమైన సమాచారం :పోస్టు పేరు: లోకల్ బ్యాంక్ ఆఫీసర్ (ఎల్బిఓ) జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్ స్కేలమొత్తం ఖాళీలు: 2,500, నోటిఫికేషన్ తేదీ: జులై 3, 2025. దరఖాస్తు తేదీలు: జులై 4, 2025 నుంచి ఆగస్టు 3, 2025 (రాత్రి 11:59 గంటల వరకు). అధికారిక వెబ్‌సైట్: %ఝఝ.ఝఅనిశీటఝతీశీఝ%.ఇన్, అర్హతలు: ఈ ఉద్యోగాలకు అప్లై చేయడానికి అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి ఏదైనా విభాగంలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ లేదా రీజనల్ రూరల్ బ్యాంక్ లో కనీసం ఒక సంవత్సరం అనుభవం అవసరం. (యెన్ బి ఎఫ్ సి ఎస్, కో ఆపరేటివ్ బ్యాంకులు, పేమెంట్ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు లేదా ఫిన్‌టెక్ కంపెనీలలో అనుభవం ఈ రిక్రూట్‌మెంట్‌కు అర్హత కాదు). వయస్సు: జులై 1, 2025 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయస్సు సడలింపు ఉంటుంది. దీంతో పాటు అభ్యర్థుల సిబిల్ స్కోర్ కూడా 680 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. తక్కువ స్కోర్ ఉంటే మాత్రం తర్వాత రిజెక్ట్ చేసే ఛాన్సుంది.దరఖాస్తు రుసుము: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు రూ. 850 (జి ఎస్ స్టీ తో సహా) o పేమెంట్ గేట్‌వే ఛార్జీలు. ఎస్సి, ఎస్టీ, పిడబ్ల్యుబిడి, ఈఎస్‌ఎం, మహిళలకు రూ. 175 (జి ఎస్ స్టీ తో సహా) o పేమెంట్ గేట్‌వే ఛార్జీలు.ఎంపిక ప్రక్రియ: ఆన్‌లైన్ టెస్ట్, లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ (ఎల్ పి టి), సైకోమెట్రిక్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ పోస్టులకు ఎంపికైన వారికి ప్రారంభ జీతం నెలకు రూ.48,480 నుంచి రూ.85,920 వరకు (అలవెన్సులు, ఇతర ప్రయోజనాలతో సహా). దరఖాస్తు విధానం: బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారిక వెబ్ సైట్ www.bankofbaroda.inని ఓపెన్ చేయండి. కెరీర్స్ విభాగంలో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ రిక్రూట్ మెంట్ 2025 నోటిఫికేషన్ పై క్లిక్ చేయండి. ఆన్ లైన్ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేసి, అవసరమైన పత్రాలను అప్ లోడ్ చేయండి. దరఖాస్తు రుసుమును ఆన్ లైన్ లో చెల్లించండి. దరఖాస్తును సమర్పించిన తర్వాత, భవిష్యత్ ఉపయోగం కోసం రిజిస్ట్రేషన్ నంబర్‌ను సేవ్ చేసుకోండి. ప్రొబేషన్ వ్యవధి: 12 నెలలు. ఉద్యోగ స్థానం: దరఖాస్తు చేసిన రాష్ట్రం లోనే ఉద్యోగం. స్థానిక భాషలో నైపుణ్యం తప్పనిసరి.

## బీసీసీఐకి కాసుల పంట..
## 2023-24 ఏడాదికి
## రూ. 9471 కోట్లు




ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి కాసుల పంట పండుతున్నది. ప్రపంచంలోనే ధనిక బోర్డుగా వర్ధిల్లుతున్న బీసీసీఐ మరోమారు తన సత్తా ఏంటో చూపెట్టింది. 2023-24 వార్షిక సంవత్సరానికి గాను బీసీసీఐ ఏకంగా రూ. 9741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఐపీఎల్‌దే అగ్రభాగం కావడం విశేషం. అత్యంత ప్రజాదరణ పొందిన ఐపీఎల్‌తో బోర్డుకు రికార్డు స్థాయిలో రూ. 5761 కోట్లు వచ్చాయి. బోర్డు మొత్తం ఆదాయంలో ఇది 59 శాతంగా నమోదు అయ్యిందని ప్రముఖ బ్రాండింగ్ సంస్థ రెడిఫ్యుజన్ తమ నివేదికలో పేర్కొంది. దీనికి తోడు ఐపీఎల్ కాకుండా మిగతా అంతర్జాతీయ మ్యాచ్‌లు, సిరీస్‌ల్లో మీడియా హక్కుల ద్వారా రూ. 361 కోట్ల ఆదాయం సమకూరింది. ఇదిలా ఉంటే ఐపీఎల్ ద్వారా కోట్లు కొల్లగొడుతున్న బీసీసీఐ ఆదాయ నిల్వలు రూ. 30వేల కోట్లకు చేరుకున్నాయి.

## నేడు భారత్, ఇంగ్లండ్ రెండో వన్డే

లార్డ్స్: ఇటీవలే ముగిసిన టీ20 సిరీస్‌తో పాటు బుధవారం మొదలైన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా సౌతాంప్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో విజయం సాధించిన భారత మహిళల క్రికెట్ జట్టు.. సిరీస్ గెలుపుపై గురిపెట్టింది. తొలి మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించిన ఉమెన్ ఇన్ బ్లూ.. లార్డ్స్‌లోనూ అదే జోరును కొనసాగించాలని భావిస్తున్నది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే టీమ్‌ఇండియా.. శ్రీలంక, దక్షిణాఫ్రికాతో సిరీస్‌ల విజయం తర్వాత వరుసగా మూడో వన్డే సిరీస్‌ను ఖాతాలో వేసుకునే అవకాశముంది. బ్యాటింగ్ విషయంలో భారత్ దుర్భేధ్యంగా కనబడుతున్నది. ఓపెనర్లు స్మృతి మందన, ప్రతీక రావల్, మూడో స్థానంలో వస్తున్న హర్లీన్ డియోల్ మంచి టచ్‌లో ఉన్నారు. ప్రతీక రాణించడంతో షెఫాలీ వర్మ వంటి బ్యాటర్ బెంచ్‌కే పరిమితమవ్వాల్సి వస్తున్నది.
మిడిలార్డర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ గత వన్డేలో కాస్త తడబడ్డా.. జెమీమా, దీప్తి శర్మ మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. రిచా ఘోష్ ఫినిషర్ పాత్రను పోషిస్తున్నది. బౌలింగ్ విషయానికొస్తే.. సీనియర్ పేసర్లు రేణుకా సింగ్ ఠాకూర్, పూజా వస్త్రకార్ లేని లోటును యువ పేసర్లు అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్ భర్తీ చేస్తున్నారు. తొలి వన్డేతో అరంగేట్రం చేసిన క్రాంతి.. వరుస ఓవర్లలో వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్‌ను దెబ్బతీసింది. ప్రపంచకప్ నాటికి వీరిని మరింత సానబెడితే భారత బౌలింగ్ బెంచ్ కూడా బలంగా మారనుంది. ఇక స్పిన్ విభాగంలో దీప్తి శర్మ, స్నేహ్ రాణాకు తోడుగా తెలుగమ్మాయి శ్రీచరణి అంచనాలకు మించి రాణిస్తున్నది. అన్ని విభాగాల్లో భారత్ ఆధిపత్యం కొనసాగుతుంటే సొంతగడ్డపై ఇంగ్లండ్ తడబడుతున్నది. మొదటి వన్డేలో విఫలమైన ఆ జట్టు.. రెండో వన్డేలో అయినా పుంజుకుని సిరీస్‌ను సమం చేయాలని భావిస్తున్నది.

భారత ఓపెనర్ ప్రతీకకు ఐసీసీ షాకిచ్చింది. సౌతాంప్టన్‌లో జరిగిన తొలి వన్డేలో ప్రతీక.. ఇంగ్లండ్ బౌలర్లు లారెన్ ఫైలర్, సోఫీ ఎకిల్‌స్టొన్‌తో దురుసుగా ప్రవర్తించినందుకు గాను ఐసీసీ.. ఆమెకు ఒక డీమెరిట్ పాయింట్‌తో పాటు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానాను విధించింది. ఇక మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ నమోదుచేసినందుకు గాను ఇంగ్లండ్‌కూ జరిమానా పడింది. దీంతో ఇంగ్లండ్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 5 శాతం కోత పడింది.




## భారత ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ..
## ఇంగ్లండ్ జట్టు మొత్తానికి జరిమానా..!



క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా పరిగణించే అంతర్జాతీయ క్రికెట్ మండలి హద్దు మీరిన ఆటగాళ్లకు జరిమానాలు విధిస్తుంటుంది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ ప్రతికా రావల్ కు ఐసీసీ షాకిచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఓపెనర్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా వేసింది. అంతటితోనే సరిపెట్టకుండా ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాట్ సీవర్ బ్రంట్ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు కూడా భారీ ఫైన్ పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించింది ఐసీసీ. జూలై 17న బర్మింగ్‌హమ్‌లో జరిగిన వన్డేలో ప్రతికా మైదానంలో రెండుసార్లు ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించింది. 18వ ఓవర్లో సింగిల్ తీసే క్రమంలో ఇంగ్లండ్ బౌలర్ లారెన్ ఫిలెర్ ను ఢీకొట్టింది. 36 పరుగుల వద్ద ఔటైనా ప్రతీకా కోపాన్ని నియంత్రించుకోలేక సోఫీ ఎకిల్‌స్టోన్‌తో వాగ్వాదానికి దిగింది. దాంతో, రెండు పర్యాయాలు ఐసీసీ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన విషయాన్ని మ్యాచ్ అనంతరం రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ సమయంలో భారత ఓపెనర్ తన పొరపాటును అంగీకరించింది. దాంతో, లెవల్ 1 తప్పిదంగా పరిగణించి ఆమెకు మ్యాచ్ ఫీజులో పది శాతం కోత.. ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.



## 'ఒక చూపుతో నాలోనే పుట్టిందే



రామ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్రాకింగ్ తాలూకా'. ఓ సినీ హీరో అభిమాని కథగా తెరకెక్కిస్తున్నారు. మహేష్‌బాబు.పి దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా నుంచి 'నువ్వుంటే చాలే..' అనే గీతాన్ని విడుదల చేశారు. ఈ పాటను హీరో రామ్ రచించడం, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఆలపించడం హైలైట్‌గా నిలిచింది. 'ఒక చూపుతో నాలోనే పుట్టిందే, ఏదో వింతలా గుండెలో చేరిందే, నువ్వెవరో నాలోన అని అడిగానే..తానేగా ప్రేమని తెలిపిందే..నువ్వుంటే చాలే..' అంటూ పొయెటిక్‌గా సాగిందీ గీతం. హీరో ప్రేమప్రయాణానికి ఈ పాట అద్దం పడుతుందని, విజువల్స్ కూడా కట్టిపడేస్తాయని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీబోర్సే, ఉపేంద్ర, రావు రమేష్, మురళీశర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ మని, సంగీతం: వివేక్, మెర్విన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మహేష్‌బాబు.పి.

## నాకు ఆ చాన్సే లేదు!

అచ్చ తెలుగందం శ్రీలీల ఇప్పుడు కెరీర్‌లో ఫుల్ బిజీగా ఉంది. ఈ భామకు దక్షిణాదితో పాటు హిందీలో కూడా వరుస ఆఫర్లొస్తున్నాయి. అయితే బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఈ అమ్మడు ప్రేమాయణం సాగిస్తున్నదని గత కొన్నాళ్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. కార్తీక్ ఆర్యన్ ఇంట్లో జరిగిన ప్రైవేట్ వేడుకలకు కూడా ఈ భామ హాజరు కావడంతో వీరిద్దరి బంధం సమ్‌థింగ్ స్పెషల్ అనే మాటలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది శ్రీలీల. షూటింగ్ సమయంలో అమ్మ ఎప్పుడూ తనతోనే ఉంటుందని, అలాంటప్పుడు ఇక ప్రేమలో పడే చాన్సెక్కడిదని నవ్వుతూ చెప్పింది. 'నేను ప్రేమలో ఉన్నానని అందరూ అనుకుంటున్నారు. కానీ నాకు ఆ చాన్స్ లేదు. షూటింగ్ రోజుల్లో అమ్మ నాతోనే ఉంటుంది. ఈ మధ్య మియామి వెళ్లినప్పుడు కూడా అమ్మను తీసుకెళ్లా. అయినా నాపై రూమర్స్ వస్తూనే ఉన్నాయి' అని శ్రీలీల చెప్పింది. పెళ్లి గురించి మాట్లాడుతూ 'ఇప్పుడు నాకు 23 ఏళు ్ల. ఎంత కాదన్నా ముప్పైఏళ్ల వరకు మాత్రం పెళ్లి గురించి ఆలోచించే తీరిక లేదు' అని క్లారిటీనిచ్చింది.

## టాలీవుడ్‌లో విషాదం
## ఫిష్ వెంకట్ కన్నుమూత

టాలీవుడ్ ప్రముఖ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్ (53)



కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వెంకట్ ప్రాణాలు కోల్పోయారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట్?ను ఇటీవల కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. ఐసీయూలో మృత్యువుతో పోరాడుతూ వెంకట్ మృతి చెందారు. ఆయన మరణంతో టాలీవుడ్? విషాదంలో మునిగిపోయింది. ఆయన అభిమానులు, పరిశ్రమకు చెందినవారంతా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఫిష్ వెంకట్ ఆరోగ్యం కొన్ని నెలలుగా క్షీణించింది. దీంతో ఆయన్ను కుటుంబ సభ్యులు హాస్పిటల్?లో చేర్చి, చికిత్స అందించారు. అయితే ఆయనకు ఆయన రెండు కిడ్నీలూ పాడవడం వల్ల డయాలసిస్ చికిత్స అందించారు. కిడ్నీ ట్రాన్స్?ప్లాంటేషన్ చేయాలని వైద్యులు ఇటీవల సూచించారు. దానికి భారీగా ఖర్చు అవుతుండడంతో దాతలు ఎవరైనా సాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు కోరారు. కాగా, వెంకట్‌కు భార్య సువర్ణ, ఓ కూతురు ఉన్నారు.అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని చికిత్సకు రూ.50 లక్షలు అందించేందుకు హీరో ప్రభాస్ ముందుకొచ్చారని ఈ మధ్య వార్తలు వచ్చాయి. దీనిపై అప్పుడే వెంకట్ భార్య సువర్ణ స్పందించారు. ఆ ప్రచారం అబద్ధమని చెప్పారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియకపోవచ్చని, తెలిస్తే తమకు సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఫిష్ వెంకట్ అసలు పేరు వెంకటేశ్ మంగలంపల్లి. ఆయన హైదరాబాద్ ముషీరాబాద్ మార్కెట్‌లో చేపల వ్యాపారం చేసేవారు. దీంతో ఫిష్ వెంకట్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. అదే ఏరియాలో నివాసం ఉంటున్న వెంకట్, నటుడు శ్రీహరి ద్వారా ఇండస్ట్రీలో వచ్చారు. దర్శకుడు వీవీ వినాయక్ ఆయనను ఆది సినిమాతో నటుడిగా పరిచయం చేశారు. ఈ సినిమాలో 'తొడ కొట్టు చిన్నా' అనే డైలాగ్ ఇప్పటికీ ఫుల్ ఫేమస్! అలా తెరంగేట్రం చేసిన వెంకట్ దాదాపు రెండు దశాబ్దాల కెరీర్‌లో 100కుపైగా సినిమాల్లో నటించారు. కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ప్రేక్షకులను అలరించారు. పక్కా తెలంగాణ యాసలో కామెడీ చేస్తూ నవ్వించారు. ఆది, దిల్, బన్ని, కింగ్, అత్తారింటికి దారేది, మిరపకాయ్, గబ్బర్‌సింగ్, సర్దార్, డీజే టిల్లు తదితర హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనారోగ్యం కారణంగా కొంత కాలం కిందటే సినిమాలకు దూరమయ్యారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com